RNI No : APTEL 2020/80757
www.sreeprasthanam.in
శ్రీ ప్రస్థానం
మన దేశం..మన హక్కు
తెలుగు దినపత్రిక

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**ఏం ఈ ఓ వరప్రసాద్, ఏం ఈ ఓ శోభారాణి**

కౌతాళం,విద్యతోనే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోగలరని మండల విద్యాశాఖ అధికారి వరప్రసాద్, విద్యాధికారిణి-2,, శ్రీమతి శోభారాణి అన్నారు.2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నుండి జవహర్ నవోదయ కు సిరి అనే విద్యార్థిని తొమ్మిదవ తరగతికి ఎంపిక అయినట్లు కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాషా తెలిపారు. విద్యార్థినికి అధికారులు జ్ఞాపిక ను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణ నైతిక విలువలతో విద్యను అభ్యసిస్తారో వారు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలుస్తారని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు టెక్నాలజీ అభివృద్ధి చెందిన పరిస్థితులలో సెల్ ఫోన్లను ఎంతవరకు ఉపయోగించాలో తెలుసుకొని మిగతా సమయంలో మంచి మంచి పుస్తకాలను చదివి మంచి జ్ఞానాన్ని సంపాదించుకోవాలని విద్యార్థుల్ని కోరారు

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 04 సంచిక : 02 శుక్రవారం 19-04-2024 పేజీలు :04 వెల:రూ.2.00

# హాట్ హాట్ గా తెలుగు రాజకీయాలు



విజయవాడ, ఏప్రిల్ 18 తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలు మరో దశకు చేరుకున్నాయి. ఇవాళ్టి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ప్రచారం పీక్‌లో ఉంది. ఇప్పుడు నామినేషన్ ప్రక్రియ కూడా ప్రారంభమవుతున్న వేళ రాజకీయం మరింత హాట్ హాట్‌గా మారుబోతంది.ఆంధ్రప్రదేశ్ 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి నోటిఫికేషన్ ఇవాళ జారీ కానుంది. ఇవాళ మంచి రోజు కావడంతో చాలా మంది అభ్యర్థులు గురువారం నామినేషన్ వేసేందుకు సన్నద్ధమవుతున్నారు. నామినేషన్ల స్వీకరణకు జిల్లా యంత్రాంగం సంసిద్ధమైంది. వారితో బుధవారం ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా సమావేశం నిర్వహించారు. ఈ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ వారం పాటు అంట్ 25వ తేదీ వరకు కొనసాగనుంది. 25వ తేదీ వరకు స్వీకరించిన నామినేషన్లను అధికారులు పరిశీలిస్తారు. 26 వరకు వాటిని స్క్రూట్నీ చేస్తారు. ఇంతలో ఎవరైనా తమ నామినేషన్లు ఉపసంహరించుకోవాలంటే ఏప్రిల్ 29 వరకు గడువు విధించారు. ఆలోపు నామినేషన్లు వెనక్కి తీసుకోవచ్చు. అనంతరం ఫైనల్‌గా పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారుల ప్రకటిస్తారు. వారి మధ్య మే 13నపోలింగ్ నిర్వహించారు. జూన్ 4న ఫలితాలు ప్రకటిస్తారు. లోక్‌సభకు పోటీ చేసే అభ్యర్థులు పాతిక వేలు, అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థి 10 వేల రూపాయల డిపాజిట్ చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అందులో సగం చెల్లిస్తే సరిపోతుంది. లోక్‌సభ అభ్యర్థులు జిల్లా కలెక్టరేట్‌లో, అసెంబ్లీ అభఅయర్థులు నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో నామినేష పత్రాలు అధికారులకు అందిస్తారు. ఈ సందర్భంగా ఎలాంటి ఊరేగింపులు, హడావిడి లేకుండా అభ్యర్థులు రావాల్సి ఉంటుంది. అన్నింటినీ అధికారులు రికార్డు చేయనున్నారు. ప్రతి అభ్యర్థి నాలుగు సెట్ల వరకు నామినేషన్లు వేయొచ్చు. ఎమ్మెల్యే అభ్యర్థి ఫాం 2బీ, లోక్‌సభకు పోటీ చేసే అభ్యర్థి ఫాం2 ఏ సమర్పించాలి. ఇవి నామినేషన్ గడువు తీరేలోపు ఎప్పుడైనా సమర్పించవచ్చు. నామినేషన్ రోజే ఇవ్వాలే రూల్ లేదు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కచ్చితంగా తమతోపాటు కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలు అందజేయాలి. దీన్ని ఫాం 26 స్టాంప్ పేపర్‌తో కలిపి ఇవ్వాలి. ఇది పది రూపాయల కంటే ఎక్కువ విలువ కలిగి ఉండాలి. తప్పనిసరి పరిస్థితిలో ఈ స్టాంప్ పేపర్ కూడా వాడుకోవచ్చు. ఈ ఫాంలో ఆస్తులు, అప్పులతోపాటు కేసుల వివరాలు ప్రకటించాలి. ఇది నామినేషన్ వేసిన రోజే ఇవ్వాలనే రూల్ లేదు. నామినేషన్ స్వీకరణ గడువు ముగిసేలోపు ఎప్పుడైనా ఇవ్వొచ్చు. ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీలు ప్రతి అభ్యర్థికి బీఫాం ఇస్తాయి. తమ పార్టీ తరపున ఆ వ్యక్తే అభ్యర్థిగా ధ్రువీకరిస్తూ ఇచ్చే పత్రం ఇది. నామినేషన్ టైంలో ఆయా అభ్యర్థుల పార్టీ గుర్తును కూడా నామినేషన్లో పొందుపరచాలి. స్వతంత్ర అభ్యర్థులైతే ఎన్నికల సంఘం విడుదల చేసిన ఫ్రీ సింబల్స్‌లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది. నేరుగా నామినేషన్ ఇవ్వలేని పరిస్థితిలో అభ్యర్థులు సువిధ యాప్ ద్వారా నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చు. అయితే వాటిని తర్వాత ఆర్వోకు స్వయంగా అభఅయర్థి వెళ్లి ఇవ్వాల్సి ఉంటుంది. ఇది గడువు లోపు జరగాలి. లేకుంటే ఆ నామినేషన్‌ను ప్రతిపాదనకు తీసుకోరు. నేరుగా నామినేషన్లు మాత్రం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకుంటారు. సెలవు రోజుల్లో నామినేషన్లను స్వీకరించరు. ఒక వ్యక్తి ఎమ్మెల్యేగా లేదా ఎంపీగా పోటీ చేయాలంటే ఆ నియోజకవర్గంలో ఉండే ఓటర్లు ప్రపోజ్ చేయాలి. ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థికి అయితే ఒక ఓటర్లు ప్రతిపాదిస్తే సరిపోతుంది. అలా ప్రతిపాదిన్తా నామినేషన్ పత్రంపై సంతకం చేయాల్సి ఉంటుంది. స్వతంత్రంగా పోటీ చేసే వాళ్లకు మాత్రం 10 మంది ఓటర్లు సంతకాలు చేయాలి. ఒక అభ్యర్థికి సపోర్ట్ చేసిన వ్యక్తి మరొక అభ్యర్థికి సపోర్ట్ చేయకూడదనే రూల్ ఏమీ లేదు. ఒక ఓటర్లు ఎంత మంది అభ్యర్థులకైనా ప్రపోజ్ చేయువచ్చు. నామినేషన్ పత్రాలు సమర్పించే సయమంలో కూడా రూల్స్ పాటించాలి. లేకుంటే కేసులు ఎదుర్కొనే ఛాన్స్ ఉంది. నామినేషన్ దాఖలు చేసే ఆఫీస్‌కు అంటే... ఆర్వో ఆఫీస్‌కు 100 మీటర్ల దూరంలోనే వాహనాలు నిలిపివేయాలి. ఆర్వో గదిలోకి కేవలం ఐదుగురిని మాత్రమే అనుమతి ఇస్తారు. ఎన్నికల కోసం అభ్యర్థులు పెట్టే ఖర్చు నేటి నుంచి మొదలు కానుంది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి దీన్ని లెక్కిస్తారు. దీని కోసం నామినేషన్ దాఖలు చేసిన ప్రతి అభ్యర్థి ప్రత్యేక బ్యాంకు అకౌంట్ తెరవాల్సి ఉంటుంది. దీని ఆధారంగా అధికారులు అభ్యర్థి ఖర్చును లెక్కిస్తారు. ఎమ్మెల్యే అభ్యర్థి 40 లక్షల వరకు, ఎంపీ అభ్యర్థి 95 లక్షల వరకు ఖర్చు పెట్టుకునే వీలుంది.

## టీడీపీలో చేరిన భీమిలి, జీడీ నెల్లూరు వైసీపీ నేతలు

**కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు నాయుడు**

అమరావతి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో భీమిలి, జీడి నెల్లూరు నియోజకవర్గాల వైసీపీ నేతలు గురువారం టీడీపీలో చేరారు. వీఎంఆర్డీఏ ఛైర్ పర్సన్ అక్రమాని విజయనిర్మలవెంకట్రావుతో పాటు విశాఖజిల్లా చిరంజీవి(చిరు)సేవా సంఘం అధ్యక్షులు దుక్క కృష్ణాయాదవ్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒమ్మి దేవుడు, పద్మనాభం మాజీ ఎంపీపీ గోపిరాజు, మాజీ సర్పంచులు గేదెల చంద్రారావు, నమ్మి వెంకట్రావు, భీమిలి 25వ వార్డు అధ్యక్షులు గడిదేశ సూర్యబాబు చేరారు. జీడి నెల్లూరు నుండి సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ బాబు నాయుడు, మాజీ సర్పంచ్ జయచంద్ర నాయుడు చేరారు. వీరికి చంద్రబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

## సీఎం జగన్ హత్యకు కుట్ర జరిగింది : రిమాండు రిపోర్టు

**సీఎం జగన్‌పై దాడి కేసులో రిమాండ్ రిపోర్ట్**
**కచ్చితంగా హత్య చేసేందుకు కుట్ర జరిగింది**
**ముఖ్యమంత్రి కోసం పక్కాగా స్కెచ్ గీసుకున్నారు**
**కాల్‌డేటా, సిసిటివి ఫుటేజ్‌లో విస్తుపోయే విషయాలు**

దాడి వెనుక సీఎం జగన్‌ను చంపాలన్న ఉద్దేశం ఉందని పోలీసులు వెల్లడించారు. సీఎంను హత్య చేయాలనే వేముల సతీష్ పదునైన రాయితో దాడి చేసినట్లు తెలిపారు. అయితే అదృష్టవశాత్తు సీఎం జగన్‌కు పెద్దగాయం కాలేదన్నారు.సీఎం జగన్‌పై దాడి చేసిన నిందితుడిని గుర్తించామని తెలిపారు పోలీసులు. కాల్ డేటా, సీసీటీవీ ఫుటేజీలో కూడా నిందితుడి కదలికలు స్పాట్‌లో ఉన్నట్లు నిర్ధారించినట్లు చెప్పారు. తమకు వచ్చిన సమాచారంతో అన్ని ఆధారాలు సేకరించి నిందితుడ్ని అరెస్టు చేశామన్నారు. 17వ తేదీన నిందితుడిని రాజరాజేశ్వరిపేటలో అరెస్ట్ చేసి సెల్‌ఫోన్ సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.సీఎంపై దాడి చేయాలని నిందితుడు ముందస్తుగా పథకం వేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసులో ఏ2 ప్రోద్బలంతో.. నిందితుడు సతీష్ కుట్ర చేసి దాడికి పాల్పడినట్లు గుర్తించినట్లు తెలిపారు. సీఎంను చంపాలనే సున్నితమైన తలభాగంపై దాడి చేసినట్లు చెప్పారు.



## నేనున్నా భయపడకండి.. అంబులెన్స్‌లో వచ్చిన పేషెంట్‌ను కలిసిన జగన్.. సాయం చేయాలని కోరగా..



జననాయకుడికి అడుగడుగునా జన నీరాజనం.. మండుటెండను సైతం లెక్క చేయకుండా అపూర్వ స్వాగతం లభిస్తోంది. మేమంతా సిద్ధం బస్సు యాత్ర 17వ రోజు కూడా విశేష స్పందన లభిస్తోంది.ప్రస్తుతం కడియపులంకకు సీఎం జగన్ యాత్ర చేరుకుంది. ఉదయం తేతలి దగ్గర మొదలైన యాత్ర.. తణుకు, రావులపాలెం మీదుగా కొనసాగుతోంది. రావులపాలెంలో సీఎం జగన్‌కు అమితాదరణ లభించింది. కిలోమీటర్ల కొద్దీ వీరాభిమానులు బస్ యాత్రలో పాల్గొన్నారు. భారీగా జనం పోటెత్తడంతో జాతీయ రహదారి పూర్తిగా కిక్కిరిసిపోయింది. తండోపతండాలుగా తరలివస్తున్న అభిమానులను పలకరిస్తూ సీఎం జగన్ ముందుకు సాగుతున్నారు.ఈ క్రమంలో మడికి గ్రామంలో అంబులెన్స్‌లో వచ్చిన ఓ పేషెంట్‌ను సీఎం జగన్ కలిశారు. సహాయం కావాలని సీఎంని ఆ పేషెంట్ బంధువులు కోరారు. అవసరమైన సహాయం అందిస్తానని సీఎం హామీ ఇచ్చారు. ప్రమాదంలో గాయపడి ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని.. మరింత సహాయం కావాలని బాధితులు సీఎంను కోరగా.. సీఎం సానుకూలంగా స్పందించి సాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## జగన్ మనకు అవసరమా....



అనంతపురం, ఏప్రిల్ 18 ఎన్నికలు ఉన్నాయని జగన్ సిద్ధం అంటూ బయటకు వస్తున్నారని... పెద్ద పెద్ద కోటలు కట్టుకొని ఉంటున్నారని వైఎస్ షర్మిల విమర్శించారు. ప్రజల సమస్యలు ఏనాడైనా విన్నారా? అని ప్రశ్నించారు. హంద్రీనీవా ప్రాజెక్టు వైఎస్ఆర్ హయంలో 90 శాతం పూర్తి అయిందని వైఎస్ షర్మిల అన్నారు. 2019 ఎన్నికల సమయంలో చంద్రబాబు కట్టలేదని జగన్ ఎద్దేవా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలో వస్తే ప్రాజెక్ట్ పూర్తి చేసి 127 చెరువులకు నీళ్ళు ఇస్తానని జగన్ చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. దాని ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారని.. అధికారంలో వచ్చాక ప్రాజెక్ట్ పట్టించుకునేవారే లేరని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజక వర్గంలో వైఎస్ షర్మిల బహిరంగ సభ నిర్వహించారు.ఇండస్ట్రియల్ కారిడార్ అన్నాడు. ఒక్క పరిశ్రమ రాలేదు. రఘువీరా హయాంలో భూ సేకరణ జరిగింది. భూములు ఉన్నా పరిశ్రమలు రాలేదు. లేదర్ పార్క్ అన్నాడు. మరిచారు. మడక శిర నియోజక వర్గం చుట్టూ రింగ్ రోడ్ అన్నారు...మరిచారు. గత 10 ఏళ్లుగా ఈ నియోజక వర్గాన్ని ూఆఖ, జఆఖ మోసం చేసింది. ప్రత్యేక హోదా మన రాష్ట్రానికి సంజీవని. హోదా వచ్చి ఉంటే వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. హోదా విషయంలో బీజేపీ మోసం చేసింది. అయినా బీజేపీ తో బాబు, జగన్ పోటీలు పడి పొత్తులు పెట్టుకుంటున్నారు. పొత్తులు, తొత్తులకు ఓటు వేయడం అవసరమా? బీజేపీకి గులాం గిరీ చేస్తున్నారు. బీజేపీకి బానిసలుగా మారారు. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు. ఒక్క సీటు లేని బీజేపీ రాష్ట్రంలో రాజ్యం ఏలుతుంది. బాబుకి ఓటు వేసినా బీజేపీకి వేసినట్లే. జగన్ కి ఓటు వేసినా బీజేపీ ఓటు వేసినట్లే. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టిన బీజేపీ, బాబు, జగన్ లు ఈ రాష్ట్రానికి అవసరమా? హోదా ఇవ్వని, మోసం చేసిన ఈ పార్టీలు మనకు అవసరమా? ప్రత్యేక హోదా ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమే. హోదా 10 ఇస్తామని ంఎఅఅ మ్యానిఫెస్టోలో పెట్టింది. రాష్ట్రంలో అధికారంలో వస్తే మొదటి సంతకం భారీగా ఉద్యోగాల కల్పన మీదే ఉంటుంది. 2.25 లక్షల ఉద్యోగాల భర్తీ మీదనే తొలి సంతకం. ప్రతి మహిళ పేరు మీద 5 లక్షలతో పక్కా ఇండ్లు కట్టిస్తం. ఏడాదికి పెద్ద మహిళకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తాం.

## బూతులు మాట్లాడినట్లు నిరూపిస్తే.. బాబు, పవన్‌కు పేర్ని నాని సవాల్



తాడేపల్లి: మచిలీపట్నంలో చంద్రబాబు మాట్లాడిన ప్రతి మాట అబద్ధమేనని మాజీ మంత్రి పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్జితో మాట్లాడి తోట త్రిమూర్తులుకి బెయిల్ ఇప్పించారని అబద్ధం చెప్పాడని మండిపడ్డారు.శిరోముండనం కేసు 1996లో జరిగిందని, ఆ ఘటన జరిగినప్పుడు తోట త్రిమూర్తులు టీడీపీలోనే ఉన్నారు కదా అని ప్రశ్నించారు. 1995 నుంచి 2020 వరకు తోట త్రిమూర్తులు టీడీపీలో లేరా అని బాబును నిలదీశారు. ఈ కేసులో ముద్దాయిగా ఉన్నప్పుడు త్రిమూర్తులు టీడీపీ నుంచి పోటీ చేసిన విషయాన్ని పేర్ని నాని గుర్తుచేశారు.చంద్రబాబులాగా అసహ్యంగా మాట్లాడే నాయకులు ఎవరైనా ఉంటారా అని మండిపడ్డారు. తనకు బూతులు తిట్టడానికి మంత్రి పదవి ఇచ్చారని అంటున్నారని, తాను ఏనాడు చంద్రబాబు, పవన్‌లను బూతులు తిట్టలేదని చెప్పారు. ఒకవేళ తాను బూతులు మాట్లాడి ఉంటే నిరూపించాలంటూ సవాల్ విసిరారు. బాబుకు వయసు పెరిగింది కానీ.. ఏం మాట్లాడాలో తెలియలేదని విమర్శించారు. 4 ఏళ్ళ సీఎంగా ఉన్న చంద్రబాబు బందర్‌కు ఏం చేశారని ప్రశ్నించారు.బందర్‌కు పూర్వవైభవం రావడానికి కారణం సీఎం జగన్ అని పేర్ని నాని తెలిపారు. కృష్ణా వర్సిటీ, పాలిటెక్నిక్ కాలేజీలు నిర్మించామన్నారు. పోర్టు పనులు శరవేగంగా జరిగేలా చూస్తున్నామన్నారు. 26వేల మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలిచ్చామని పేర్కొన్నారు. కరోనా సమయంలో తన కొడుకు పేదలకు సేవ చేశాడని తెలిపారు. 75 ఏళ్ల వయసున్న చంద్రబాబువి అన్నీ పాపపు మాటలేనని దుయ్యట్టారు. తన కొడుకు గంజాయి అమ్ముతున్నాడని తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడని మండిపడ్డారు. చంద్రబాబు తీరును ప్రశ్నిస్తే నతాను బూతులు నానినా? అని నిలదీశారు.

## బాబు, రేవంత్ మరోసారి కుమ్మక్కయ్యారు: ఎమ్మెల్యే ఆర్కే

ఢిల్లీ: చంద్రబాబు, రేవంత్ రెడ్డి మరోసారి కుమ్మక్కయ్యారంటూ మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి. ఓటుకు నోటు కేసుపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది.అయితే. కేసును వాయిదా వేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఇదే చివరి అవకాశమని, మళ్లీ వాయిదాలు ఇచ్చేదిలేదంటూ సుప్రీంకోర్టు స్పష్టం చేస్తూ..



జూలై 24కు విచారణను వాయిదా వేసింది.విచారణ అనంతరం ఎమ్మెల్యే ఆర్కే సాక్షి మీడియాతో మాట్లాడుతూ, "ఒక ఓటుకు ఐదు కోట్లు బేరం పెట్టుకున్న చంద్రబాబు ఆడియో బయటపడింది. 50 లక్షలు ఇస్తూ పట్టుబడ్డ వ్యక్తి రేవంత్ రెడ్డి. ప్రపంచమంతా చూస్తుండగానే డబ్బు ఇచ్చారు. అన్ని సాక్షాలు ఉన్న ఈ కేసు ముందుకు సాగకపోవడానికి కారణం వ్యవస్థలను మేనేజ్ చేయడమే. ఏడేళ్ల నుంచి కేసు ముందుకు నడవకుండా రకరకాల కారణాలతో సాగదీస్తున్నారు. సుప్రీంకోర్టు ఇదే చివరి అవకాశమని స్పష్టం చేసింది. రాబోయే రోజుల్లో చంద్రబాబుకు ఈ కేసులో శిక్ష తప్పదు" అని ఎమ్మెల్యే ఆర్కే చెప్పారు.

## రాహుల్ గాంధీకి ధైర్యం లేదు: రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత 'రాహుల్ గాంధీ' అమేథీ నుంచి పోటీ చేస్తారనే వార్తలు పెద్దగా వినిపించాయి. ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఇప్పటికి కూడా కాంగ్రెస్ తరపున అమేథీలో పోటీ చేసే అభ్యర్థి ఎవరనేది స్పష్టం కాలేదు.ప్రియాంక గాంధీ భర్త 'రాబర్ట్ వాద్రా' పోటీ చేయనున్నట్లు వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. దీనిపైన కూడా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.2019లో అమేథీ లోక్‌సభ స్థానం నుంచి ఓటమి పాలైన రాహుల్ గాంధీకి ఈసారి అక్కడి నుంచి పోటీ చేసే ధైర్యం లేదని బీజేపీ సీనియర్ నేత రాజ్‌నాథ్ సింగ్ గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. అక్కడ ఓటమి చవిచూసిన తరువాత కేరళకు వలస వెళ్లారని సింగ్ చెప్పారు.పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు వామపక్షాలు, కాంగ్రెస్‌లు ప్రయత్నిస్తున్నాయని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. సీఏఏ చట్టం వల్ల ఎవరి పౌరసత్వం ప్రభావితం కాబోదని సీనియర్ బీజేపీ నాయకుడు హామీ ఇచ్చారు.అంతరిక్ష రంగంలో దేశం సాధించిన విజయాలు మరియు భారతదేశపు మొట్టమొదటి మానవ అంతరిక్షయాన కార్యక్రమం అయిన గగన్‌యాన్ వంటి వివిధ రాబోయే ప్రాజెక్టులను కూడా ఆయన ప్రస్తావించారు. అనిల్ కె ఆంటోనీని ప్రశంసిస్తూ.. అతనికి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కేరళలో లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 26న జరగనుండగా, జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

ప్రస్థానం



# సంపాదకీయం

శుక్రవారం 19-04-2024

## ఏళ్లలో 1000 శాతం పెరిగిన బిలియనర్లు

భారతదేశం బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థను దాటేసి ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందనీ, త్వరలో ఐదు ట్రిలియన్ డాలర్లకు చేరుకొని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంటుందనీ, దేశంలో కుల రాజకీయాలు చేయొద్దని, మన దేశంలో ఉన్నది రెండే రెండు వర్గాలని ఒకటి పేదలు రెండవ వారు పేదలను ఉద్ధరించే వారని పదే పదే చెబుతున్నారు. దేశంలో పెరుగుతున్న జీడీపీ ఎవరి జేబుల్లోకి పోతున్నది. 2022 లో 22.6% జాతీయ ఆదాయం ఉన్నత ఆదాయ వర్గాల ఒకే ఒక్క శాతం దగ్గర ఉన్నది. 1951లో ఈ ఒక్క శాతం జనాభా దగ్గర ఉన్నది 11.5% మాత్రమే. 1980 నాటికి 6 శాతానికి తగ్గిపోయినది. ఇలా ఆదాయాలని లబ్ధి పొందిన వారెవరు. అదే విధంగా ఉన్నత ఆదాయ వర్గం 10 శాతం జనాభా చేతిలో 1951లో 36.7 శాతం కాగా 2022 నాటికి 57.7% పెరిగిపోయినది. ఇలా ఆదాయాలని దక్కించుకున్న వారు ఎవరు? ఉన్నత కులాలవారా? దీనికి భిన్నంగా 2022 లో 50 శాతం జనాభా చేతిలో జాతీయ ఆదాయం కేవలం 15 శాతం మాత్రమే ఉంది. అయితే 1951లో ఈ 50 శాతం జనాభా వాటా 20.6 గా ఉన్నది. ఇలా పేదలు నిరుపేదలుగా మారడం, మిలియనీర్లు బిలియనీర్లుగా మారడం మన దేశంలోనే జరుగుతున్నది. అయితే దేశంలో పరిస్థితులు దీనికి భిన్నంగా ఉన్నాయి. సమాజం కులాల పరంగా, మతాల పరంగా విడిపోయి దేశంలో 28 కోట్ల మంది ప్రజలు అర్ధాకలితోనూ, 21 కోట్ల మంది అనారోగ్యాలతోనూ, కోట్లాదిమంది నిరుద్యోగంతోనో ఉన్నారని అనేక ఆర్థిక నివేదికలు తెలియజేస్తున్నాయి. ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం మహిళలు 80 శాతం మందికి రక్తహీనత, 30 శాతం మంది అవిద్యతో, 80 శాతం మంది స్త్రీలు ఎటువంటి నైపుణ్యాలు లేక అతి తక్కువ వేతనాలతో దేశంలో ఉన్నారు. ఇటీవలే అంతర్జాతీయ శ్రామిక సంస్థ నివేదిక ప్రకారం మన దేశంలో యువత 83 శాతం మంది ఎటువంటి ఉపాధి అవకాశాలు లేకుండా ఉన్నారు. దీన్ని బట్టి చూస్తే దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎంత దుర్భరంగా ఉన్నాయో బోధపడుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే పన్నులు ఈ సదుపాయాలు ఎందుకు కల్పించలేక వాటిపై పెట్టుబడులు పెట్టలేకపోతున్నారో, తాము అధికారంలోకి వచ్చేందుకు ఉచిత పథకాలపై ఖర్చు చేస్తూ ప్రజలను ప్రలోభ పెడుతున్నారో తీసుకోవాల్సిన పరిస్థితి ఆసన్నమైనది. దేశంలో బ్రతుకుతెరువు లేక మన దేశ పౌరులు ప్రపంచ దేశాల్లో 3.7 కోట్ల మంది విదేశీ పౌరసత్వాన్ని తీసుకున్నారు. వీరందరూ ఉపాధి అవకాశాలు ఈ దేశంలో లేనందువలన వలస బాట పట్టిన వారే. ఈ వలస బాటలో మన దేశ కోటీశ్వరులు కూడా ఉన్నారు. 2013 -22 మధ్యకాలంలో 48,500 మంది కోటీశ్వరులు విదేశీ పౌరులుగా మారిపోయారు. మనదేశంలో నూతన ఆర్థిక సంస్కరణల పేరుతో ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరిస్తున్నారు. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ వలన మన ఆర్థిక వ్యవస్థ స్వేచ్ఛా వాణిజ్య పోటీ మార్కెట్ నుంచి గుత్త పెట్టుబడిగా తర్వాత నేటి కార్పొరేటీకరణ వరకు ప్రభుత్వ మద్దతుతోనే కొనసాగుతూ పెట్టుబడిదారీ వ్యవస్థగా అభివృద్ధి చెందుతూ విస్తరిస్తూ ఉన్నది. ప్రపంచీకరణ తొలి రోజుల్లో భారత్‌లో పదిమంది కూడా లేని బిలినియర్ల సంఖ్య తాజా లెక్కల ప్రకారం 200కు చేరింది. ప్రభుత్వమంటే పెట్టుబడిదారీ వ్యవహారాలను చక్కబెట్టే యంత్రంగా మిగిలిపోవడం వల్లే నేడు దేశంలో పేదరికం, నిరుద్యోగం విలయతాండవం చేస్తున్నాయి. వెనుకబడిన కులాలు ఈ అభివృద్ధిలో పాలు పంచుకోలేనందువలన పేదరికం, నిరుద్యోగం ప్రబలమైపోతున్నది. నేడు దేశంలో ఆదాయ అసమానతలు బ్రిటిష్ వలస పాలనలో కన్నా ఎక్కువగా ఉన్నాయని అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు తెలియజేస్తున్నాయి. 2019లో మన ప్రధానమంత్రి మోడీ ప్రకారం దేశంలో రెండే రెండు కులాలు ఉన్నాయి. అవి పేదలు, రెండవది పేదలను అభివృద్ధి పరిచేవారు. అలా ఆనాడు అన్న ఆయన 2024 లో ఇప్పుడు దేశంలో నాలుగు కులాలు మాత్రమే ఉన్నాయి అవి ఒకటి స్త్రీలు, రెండు యువత, మూడు రైతులు, నాలుగు పేదలు అని అంటున్నారు. కులాల ద్వారా కులాల వలన కులాల చేత పాలన చేసే రాజకీయం వద్దంటున్నారు. పేదలను గుర్తించండి అని వారి అభివృద్ధికి పాటుపడాలని అంటున్నారు. దేశంలో ఎక్కువగా హింసకు గురవుతున్నది మహిళలే అని తద్వారా వారు ఆరోగ్యవంతమైన మానసిక స్థితి లేక నివాస సదుపాయాలు లేక నిరసించి పోతున్నారని అభిప్రాయపడ్డారు. పేదలు, పేదరికం ఈ దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయని వీరి అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి జరుగుతుందని మన ప్రధానమంత్రి వాదన.. 6400 కులాలు, ఆరు మతాలు, 1618 భాషలు, 29 రకాల పండుగలు ఉన్నటువంటి దేశంలో భిన్నత్వ కోణంలోనే కొన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని పేదరికం, నిరుద్యోగం, ఆదాయ అసమానతలను నిర్మూలించగలం.

# ప్రత్యక్ష రాజకీయాల్లోకి నారా భువనేశ్వరి



విజయవాడ, ఏప్రిల్ 18 నారా భువనేశ్వరి అంటే.. ఎన్టీఆర్ కుమార్తె కంటే చంద్రబాబునాయుడు సతీమణిగానే ఎక్కువ పరిచయం. దశాబ్దాల పాటు అందరికీ తెలిసినప్పటికీ ఆమె బహిరంగంగా మాట్లాడింది చాలా తక్కువ. చంద్రబాబు రాజకీయాల్లో ఉంటే... భువనేశ్వరి హెరిటేజ్ కంపెనీని వృద్ధిలోకి తీసుకు వచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ బాధ్యతలు చూసుకున్నారు. అంతే కానీ ఎప్పుడూ రాజకీయాల జోలికి రాలేదు. కానీ చంద్రబాబునాయుడ్ని స్కిల్ కేసులో అరెస్ట్ చేసిన తర్వాత ఆమె తెర ముందుకు వచ్చారు. చంద్రబాబు అరెస్టు కారణంగా మనస్థాపానికి గురైన మరణించిన కుటుంబాలను పరామర్శించి .. ఆర్థిక సాయం చేసేందుకు రాష్ట్ర వ్యాప్త టూర్ నిర్వహించారు. నిజం గెలవాలి పేరుతో నిర్వహించిన యాత్ర ఆమెలో రాజకీయ కోణాన్ని ఆవిష్కరించింది. ఎన్టీఆర్ కుమార్తె , చంద్రబాబునాయుడు సతీమణి అయినప్పటికీ రాజకీయాల జోలికి ఎప్పుడూ రాలేదు. కనీసం పార్టీ కోసం ప్రచారం కూడా ఎప్పుడూ చేయలేదు. చివరికి చంద్రబాబు ప్రాతినిధ్యం వహించే కుప్పం నియోజకవర్ంగలోనూ ఆమె పర్యటించి రాజకీయం చేసిన సందర్భాలు తక్కువే. పూర్తిగా వ్యాపార వ్యవహారాలకే పరిమితమయ్యారు. భవిష్యత్ లో కూడా ఆమె రాజకీయాల్లోకి వస్తారని ఎవరూ అనుకోలేదు. నారా లోకేష్ ఎదురు దెబ్బలు తిన్నప్పటికీ.. తనను తాను ప్రూవ్ చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇక భువనేశ్వరి రాజకీయాల్లోకి రాననుకున్నారు. కానీ చంద్రబాబు అరెస్ట్ ఒక్క సారిగా రాజకీయ పరిణామాల్ని మార్చేసింది. ఆమె ప్రజల్లోకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడే నిజం గెలవాలి యాత్రను ప్రారంభించారు. మొదట చిత్తూరు జిల్లాలో తర్వాత ఉత్తరాంధ్రలో పర్యటించారు. ఉత్తరాంధ్రలో పర్యటన ప్రారంభించినప్పుడే చంద్రబాబునాయుడుకు బెయిల్ రావడంతో యాత్ర తాత్కలికంగా నిలిపివేశారు. కాస్త విరామం తర్వాత అన్ని జిల్లాలు పర్యటించారు. ఆమె చేసింది రాజకీయ పర్యటనలు కాదు..కానీ అక్కడి ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగాలు సంపూర్ణ అవగాహనతో .. స్పష్టతతో ఉండటం అందర్నీ ఆశ్చర్యపరిచింది. రాజకీయాలపై ఇంత అవగాహన ఉండి .. ఎన్టీఆర్ కుమార్తెగా ఉండి.. ప్రత్యక్ష రాజకీయాల్లో జోక్యం చేసుకోకపోవడం ఏమిటని అనుకున్నారు. ఇంట్లో అందరూ రాజకీయాలు చేయడం ఎందుకని ఆమె రాజకీయాల జోలికి రాలేదమో కానీ.. ఇప్పుడు నారా బ్రహ్మణి హెరిటేజ్ బాధ్యతల్ని పూర్తి స్థాయిలో తీసుకున్నారు. ఆ సంస్థను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారు. ఇప్పుడు భువనేశ్వరి కూడా కాస్త తీరికగా ఉన్నారు. ఇలాంటి సమయంలో చంద్రబాబు అరెస్టు రాజకీయంగా తన ప్రభావాన్ని చూపించాడనికి ఉపయోగపడింది. రాష్ట్ర వ్యాప్త పర్యటన తర్వాత నారా భువనేశ్వరి కూడా ప్రత్యేకమైన ఇమేజ్ తెచ్చుకున్నారు. నిజం గెలవాలి యాత్రతో వచ్చిన కాన్ఫిడెన్స్ తో .. మరో యాత్ర చేసేందుకు నారా భువనేశ్వరి సిద్ధమవుతున్నారు. మహిళల్ని ఆకట్టుకునే అవకాశాలు ఉండటంతో తెలుదేశం పార్టీ నాయకత్వం కూడా నారా భువనేశ్వరిని ఎన్నికల ప్రచారం దిశగా ప్రోత్సహిస్తున్నారు. త్వరలో చంద్రబాబు, లోకేష్‌లతో పాటు నారా భువనేశ్వరి కూడా రాజకీయ ప్రచార

సభల్లో ప్రత్యేకంగా పాల్గొనే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీకి ఇలా ప్రచారం చేసే నేతలు ఎక్కువగా ఉన్నట్లు అవుతుంది. క్రౌడ్ పుల్లర్స్ గా ఇప్పటికే చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణ వంటి వారు ఉన్నారు. ఇప్పుడు భువనేశ్వరి కూడా వస్తే మహిళా కోటాలో మహిళా ఓటర్లను ఆకట్టుకునే అవకాశం కూడా ఉంటుంది. నేరుగా ఎన్టీఆర్ కుమార్తె లేదా చంద్రబాబునాయుడు సతీమణి హోదాలో రాజకీయాల్లోకి వస్తే అంత ఇంపాక్ట్ ఉండదు. ప్రజల్లో తనదైన ముద్ర వేసిన తర్వాత రాజకీయ ఆరంగేట్రం చేస్తే.. ఆ ఎఫెక్ట్ బాగా ఉంటుంది. ఇప్పటికిప్పుడు రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేకపోయినా.. భవిష్యత్ లో ఎప్పుడు ఎలాంటి అవసరం వస్తుందో చెప్పలేం. భువనేశ్వరికి కూడా రాజకీయంగా ప్రజల్ని ఆకట్టుకునే ప్రసంగ శైలి.. ఉందని స్పష్టమైన తర్వాత ఆమె సేవల్ని టీడీపీ వినియోగించుకోకుండా ఉండదు. ప్రజాప్రతినిధిగా ఎన్టీఆర్ బిడ్డగా ప్రజల మన్ననల్ని ఆమె పొందుతారని టీడీపీ నేతలు కూడా భావిస్తున్నారు. భువనేశ్వరి సోదరి పురందేశ్వరి ఇప్పుడు ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా కీలకమైన స్థానంలో ఉన్నారు. ప్రతిభావంతురాలైన రాజకీయ నాయకురాలిగా పేరు తెచ్చుకున్నారు.

# సర్వే ల్లో కూటమికే...

విజయవాడ, ఏప్రిల్ 18 ఎన్నికలకు ముందు సర్వేలు రావడం సహజం. పేరున్న సంస్థలతో పాటు కొన్ని ప్రయివేటు సంస్థలు కూడా సర్వేలు చేస్తుంటాయి. ప్రజల మూడ్ తెలుసుకోవడంతో పాటు ఆ నియోజకవర్గంలో ఓటర్లలో ఎక్కువ మంది ఎటువైపు మొగ్గు చూపుతారో ఒక అంచనాకు వస్తారు? ఏపీ ఎన్నికలను తీసుకుంటే ఏ సర్వే సంస్థ ఐదు కోట్ల మంది ఓటర్ల అభిప్రాయాలను సేకరించదు. అది ఎంత మాత్రం సాధ్యం కాదు కూడా. అందుకే ప్రతి సర్వే సంస్థ శాంపిల్ సర్వేలను మాత్రమే నిర్వహిస్తాయి. అంటే నియోజకవర్గానికి వందో.. వెయ్యో.. ఇలా.. ముందుగా నిర్ణయించుకుని ఆ ప్రాంతాలలో సర్వే చేయడం సర్వే సంస్థలు చేస్తుంటాయి. ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని... అలాగే ప్రతి గ్రామంలో సర్వే చేయడం అనేదికూడా ఏ సంస్థకు సాధ్యం కాదు. కొన్ని నియోజకవర్గాల్లో ఎంచుకున్న గ్రామాలకే సర్వే సంస్థ ప్రతినిధులు వెళ్లి సర్వేలు చేస్తుంటాయి. ఇటీవల కాలంలో ఫోన్ల ద్వారా కూడా సర్వే సంస్థలు ప్రజల మూడ్ ను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే ఈసర్వే ఫలితాలు పెద్దగా వాస్తవ ఫలితాలకు దగ్గరగా ఉండే అవకాశం లేదు. ఎందుకంటే మెజారిటీ ప్రజాభిప్రాయాన్ని ఏ సంస్థ సేకరించలేదన్నది అందరికీ తెలిసిందే. కేవలం ప్రజల మూడ్ ను మాత్రమే పరిగణనలోకి తీసుకుని గతంలో వచ్చిన ఓట్లు.. ఈసారి వివిధ కారణాలతో పెరగనున్న ఓట్లు.. లేకుంటే తగ్గనున్న ఓట్లు అంటూ లెక్కలు వేసి సర్వే ఫలితాలు వెల్లడిస్తాయి. సార్వత్రిక ఎన్నికల ఫీవర్ పతాక స్థాయికి చేరుకుంది. పార్లమెంట్ ఎన్నికలతో పాటు ఐదు రాష్ట్రాలకు సంబంధించి అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ప్రముఖ మీడియా సంస్థలు, సర్వే ఏజెన్సీలు ప్రజానాడి పడుతున్నాయి. అందులో భాగంగా ఏపీలో మెజారిటీ లోక్సభ స్థానాలు ఏ పార్టీ దక్కించుకుంటుంది? దానినిబట్టి ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి రాబోతుంది? అన్నది సర్వే సంస్థలు తేల్చి చెబుతున్నాయి. ప్రస్తుతం కూటమి వెర్సస్ వైసీపీ అన్న పరిస్థితి ఉంది. మధ్యలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి సైతం ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తుంది. దీంతో ఏపీలో గట్టి ఫైట్ నెలకొంది. ఈ తరుణంలో సర్వే సంస్థలు ఇస్తున్న ఫలితాలు కూడా ఆసక్తికరంగా ఉన్నాయితాజాగా ఏబీపీ సీ ఓ టర్ సర్వే ఫలితాలను ప్రకటించింది. మొత్తం 25 లోక్ సభ స్థానాలకు గాను ఏపీలో ఎన్డీఏ కూటమి 20 స్థానాలను కైవసం చేసుకుంటుందని సర్వేలో తేలింది. వైసిపి ఐదు స్థానాలకి పరిమితం కానుందని సర్వేలో తేలింది. ఎన్డీఏ కూటమికి 47% ఓట్లు, వైసీపీకి 40 శాతం ఓట్లు, కాంగ్రెస్కు రెండు శాతం ఓట్లు, ఇతరులకు 11 శాతం ఓట్లు వస్తాయని తేలింది. అయితే ఈ ఒక్క సర్వే కాదు.. దాదాపు 10 సర్వే సంస్థలు కూడా ఏపీలో కూటమి ప్రభుత్వమే వస్తుందని తేల్చి చెప్పాయి. ఇండియా టుడే సర్వేలో కూటమికి 17 సీట్లు, వైసీపీకి ఎనిమిది సీట్లు వస్తాయని తేలింది. సీఎన్ఎన్ న్యూస్ సర్వేలో కూటమికి 18 సీట్లు, వైసిపికి ఏడు సీట్లు, ఇండియా టీవీ సర్వేలో కూటమికి 17, వైసీపీకి ఎనిమిది సీట్లు దక్కుతాయని తేలింది. న్యూస్ ఎక్స్ సర్వేలో కూటమికి 18, వైసిపికి ఏడు, జన్మత్ పోల్స్ సర్వేలో కూటమికి 17 , వైసీపీకి 18, స్కూల్ ఆఫ్ పాలిటెక్ సర్వేలో కూటమికి 23, వైసీపీకి రెండు, పీపుల్స్ సర్వేలో కూటమికి 23, వైసిపికి రెండు, పయనీర్ పోల్ సర్వేలో కూటమికి 18, వైసిపికి ఏడు, ఇండియా న్యూస్ సర్వేలో కూటమికి 18, వైసిపికి ఏడు, జీ న్యూస్ సర్వేలో కూటమికి 17, వైసీపీకి ఎనిమిది లోక్సభ స్థానాలు దాక్కపోతున్నాయని తేలింది. అంటే దాదాపు 11 సర్వేలు కూటమిదే విజయం అని తేల్చి చెప్పడం విశేషం.

## తోట త్రిమూర్తులు మార్పు తప్పదా

కాకినాడ, ఏప్రిల్ 18 సరిగ్గా నామినేషన్ల ఘట్టం ప్రారంభమయ్యే సమయానికి వైసీపీకి అనేక సమస్యలు చుట్టు ముడుతున్నాయి. అందులో ఒకటి మండపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అంశం. దళితుల శిరోముండనం కేసులో వైసీపీ ఎమ్మెల్సీ, మండపేట అభ్యర్థి తోట త్రిమూర్తులను దోషిగా న్యాయస్థానం తేల్చింది. శిక్ష కూడా విధించింది. అయితే ఆయన జైలుకు వెళ్లకుండా తాత్కలికంగా బెయిల్ లభించింది. శిక్షపై స్టే మాత్రం లభించలేదు. హైకోర్టులో అప్పీల్ చేసుకోవాల్సి ఉంది. సున్నితమైన దళితుల శిరోముండనం కేసులో శిక్ష పడటంతో ఆయనను అభ్యర్థిగా కొనసాగించాలా వద్ద అన్న అంశంపై వైసీపీ అధినేత చర్చిస్తున్నారు. తోట త్రిమూర్తులు అభ్యర్థిత్వాన్ని మార్చి అక్కడ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ ను నిలబెడితే ఎలా ఉంటుందని పరిశీలిస్తున్నారు. గత ఎన్నికల్లో సుభాష్ చంద్రబోస్ పోటీ చేశారు. ఒక వేళ తోట త్రిమూర్తుల్ని కంటిన్యూ చేయిస్తే దళిత ఓట్లపై ఎఫెక్ట్ పడుతుందని భావిస్తున్నారట. ఈ వ్యవహారంపై టీడీపీ నుంచి విమర్శలు తీవ్రమయ్యాయి. తోటను పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు కొన్ని దళిత సంఘాలు కూడా ఆగ్రహంతో ఉన్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తరపున షర్మిలదళితుల ఓట్లనే టార్గెట్ చేశారు. వైసీపీకి చెందిన పలువురు దళిత నేతల్ని పార్టీలో చేర్చుకుని టిక్కెట్లు ఇచ్చారు. వైఎస్ఆర్‌సీపికి దళితులు ప్రధాన మద్దతుదారులుగా ఉన్నారు. గత ఐదేళ్ల కాలంలో జరిగిన అనేక పరిణామాలు దళితుల్ని దూరం చేశాయన్న అభిప్రాయం ఉంది. ఈ క్రమంలో శిరోముండనం కేసులో దోషి తేలిన వ్యక్తినీ సమర్థిస్తూ టిక్కెట్ ఇస్తే మొద టికే మోసం వస్తుందని ఆ పార్టీలో చర్చ జరుగుతోంది. ఇప్పటికే దళితుడైన తన మాజీ డ్రైవర్ ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకు వైసీపీలో ప్రాధాన్యం లభిస్తోంది. సస్పెండ్ చేసినట్లుగా ప్రకటన చేశారు కానీ.. ఆయన పార్టీ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. రంపచోడవరం, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో గెలుపు బాధ్యతలు తీసుకున్నారు. ఆయనకు ప్రాధాన్యంపై ఇప్పటికే దళితుల్లో అసంతృప్తి ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో తోట త్రిమూర్తుల్ని కూడా ప్రోత్సహిస్తే ఇంకా ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉని చెబుతున్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి ఒక సారి టిక్కెట్ ప్రకటించిన తర్వాత వెనక్కి తగ్గరని.. అభ్యర్థి మార్చరని.. తోట త్రిమూర్తులు వర్గం నమ్మకంతో ఉంది. తామే పోటీ చేస్తున్నామని త్రిమూర్తులు కుమారుడు సోషల్ మీడియాలో ప్రకటించారు.

# పక్కా ప్లాన్ తో టీడీపీ

విజయవాడ, ఏప్రిల్ 18 ,“ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలి.. గత ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉంటేనే పార్టీ పరిస్థితి చాలా దారుణంగా మారింది. కీలకమైన నేతలు కండువాలు మార్చారు. అధికార పార్టీ నుంచి ఒత్తిళ్లు పెరిగిపోయాయి. ఈ క్రమంలో కేడర్ ను కాపాడుకోవాలంటే.. అధికారంలోకి రావాల్సిందే. లేకుంటే పార్టీ పరిస్థితి అగమ్యగోచరమవుతుంది.” గత ఏడాది ఇదే సమయానికి హైదరాబాదులోని ఎన్టీఆర్ భవన్లో టిడిపి నాయకులు నిర్వహించిన సమీక్షలో వ్యక్తం చేసిన అభిప్రాయం. పార్టీని సామాజిక మాధ్యమాలలో విస్తృతం చేయాలని అప్పట్లో నిర్ణయించారు. దానికి తగ్గట్టుగానే తెలుగుదేశం పార్టీ డిజిటల్ విభాగాలను ఈ ఎన్నికల వరకు బలోపేతం చేసినట్టు ఆ పార్టీ నాయకులు అంటున్నారు. ఎన్నికల్లో అధికార వైసిపికి అనుకూలంగా ఐప్యాక్ పనిచేస్తుండగా.. టిడిపికి రాబిన్ సింగ్ సేవలు అందిస్తున్నారు. అతడి సేవలు మాత్రమే కాకుండా తెలుగుదేశం పార్టీ, ఇతర అనుబంధ సంఘాల నాయకులు వారి దిశలో వారు పనిచేస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రత్యేకంగా డిజిటల్ డ్రైవ్ నిర్వహిస్తోంది.. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా 1.5 లక్షల వాట్స్అప్ గ్రూప్ లు క్రియేట్ చేసింది. దానికి తగ్గట్టుగానే మీమ్స్ పేజీలు రూపొందించింది. నాలుగు టిడిపి అనుకూల చానల్స్ లో ప్రసారమయ్యే వార్తల కంటెంట్ కూడా ఈ వాట్సాప్ గ్రూప్ లలో సర్క్యులేట్ చేస్తోంది. మీమ్స్ గ్రూపులలోనూ అకౌంటెంట్ వాడుకుంటున్నది. ఓ టెక్నికల్ ఎక్స్పర్ట్ చెప్పిన దాని ప్రకారం తెలుగుదేశం పార్టీకి 1,48,313 క్రియాశీల వాట్సాప్ గ్రూపులు ఉన్నాయి. ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్, ఇన్ స్టా గ్రామ్ గ్రూపులు ఇందుకు అదనం. సుమారు 500 పేజీలు టిడిపి కోసం పనిచేస్తున్నాయి. ఇక “మన టిడిపి” యాప్ లో ఏకంగా 2.5 లక్షల మంది యూజర్లు ఉన్నారు. పార్టీ చేసిన సూచనల ప్రకారం ఇందులో కంటెంట్ రూపొందిస్తారు. టిడిపిని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలంటే ఎలాంటి పనులు చేయాలో నిర్దేశిస్తారు. దాని ప్రకారం ఇక్కడ కంటెంట్.. ఇతర వీడియోలు.. మీమ్స్ తయారవుతాయి. వైసీపీకి వ్యతిరేకంగా, చంద్రబాబు, లోకేష్ కు అనుకూలంగా ఇక్కడ కంటెంట్ రూపొందిస్తారు. పాత్రికేయులు, ప్రభావశీల వ్యక్తులు ఇందులో పనిచేస్తుంటారు. ఇక మీమ్స్, ట్రోల్స్ ను రూపొందించే బృందం వేరే ఉంటుంది. ప్రస్తుతం ఎన్నికల వాతావరణం నెలకొన్న నేపథ్యంలో కథనాలను జోరుగా రూపొందిస్తున్నారు. వైసీపీకి సంబంధించిన అవకతవకలను, ప్రభుత్వ విధానాలను భూతద్దంలో చూపించి మరి ప్రజల ముందు మరో కోణాన్ని ప్రదర్శిస్తున్నారు. “ఐ టీడీపీ” విభాగంలో డిజిటల్ వలంటీర్లు ఉంటారు. వీరు అప్లికేషన్ టీం గా ఏర్పడి వలంటీర్లను నియమించుకున్నారు. వారు పార్టీ అభివృద్ధి కోసం ఒక క్యాలెండర్ నియమించుకొని దానికి తగ్గట్టుగా పనిచేస్తుంటారు. ఇందులో కీలకంగా పనిచేసిన వారికి ప్రత్యేక ప్రశంసలు లభిస్తాయి. అలా ప్రశంసలు అందుకున్న వారికి చంద్రబాబు, లోకేష్ నుంచి అభినందనలు దక్కుతాయి. పార్టీ పదవుల్లో సముచిత ప్రాధాన్యం లభిస్తుంది. ఇక “ఐ టిడిపి” విభాగం జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి చేపట్టిన వ్యతిరేక కార్యక్రమాలు ఇటీవల విజయవంతమయ్యాయని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అంతేకాదు “ఐ టిడిపి” విభాగం చేస్తున్న డిజిటల్ డ్రైవ్ లో జగన్ వ్యతిరేక ప్రచారం మాత్రమే కాకుండా.. 2014 నుంచి 2019 వరకు టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన పథకాలు.. అభివృద్ధిపై కూడా పాజిటివ్ కథనాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఇటీవల ఏపీలో పింఛన్ల పంపిణీ నిలిచిపోయిన నేపథ్యంలో.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐటీడీపీ కొన్ని వందల కొద్ది కథనాలను ప్రసారం చేసింది. వందల కొద్ది వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఇక అనుబంధ గ్రూపుల్లో ట్రోల్స్, మీమ్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. జగన్మోహన్ రెడ్డి కి ఐ ప్యాక్ పనిచేస్తున్న నేపథ్యంలో.. టిడిపికి “ఐ టిడిపి”విశేషమైన సేవలు అందిస్తోంది. అయితే ఇవన్నీ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొస్తాయా? లేదా? అనే ప్రశ్నలకు త్వరలోనే సమాధానం లభిస్తుంది.

## తాడిపత్రి నీదా... నాదా...

అనంతపురం, ఏప్రిల్ 18, త ఎన్నికల్లో తాడిపత్రి నియోజకవర్గంలో సంచలనం నమోదయింది. దశాబ్దాలుగా ఏలిన జేసీ కుటుంబానికి కంచుకోటను కేతిరెడ్డి పెద్దారెడ్డి బద్దలు కొట్టగలిగారు. అప్పట్లో జగన్ వేవ్ తో అందరూ ఓటమిపాలయినట్లుగానే తాము ఓడిపోయామని జేసీ బ్రదర్స్ సర్ది చెప్పుకున్నారు. ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికల్లో జేసీ ప్రభాకర్ రెడ్డి గెలిచి ఇక్కడ పట్టు తమకు సడలలేదని నిరూపించారు. అందుకే ఈసారి తాడిపత్రి నియోజకవర్గంలో ఎన్నిక మాత్రం మామూలుగా లేదు. మొన్నటి వరకూ పెద్దారెడ్డి అసలు సరిపోడని భావించిన ప్రజలు గెలిపించారు. రెండోసారి ఆయనకు ఛాన్స్ ఇస్తారా? లేక జేసీ అస్మిత్ రెడ్డిని ఆశీర్వదిస్తారా? అన్నది మాత్రం పెద్ద ప్రశ్నగానే ఉంది. రాయలసీమలో వైసీపీ బలంగా ఉంది. అందులో ఏమాత్రం సందేహం లేదు. అదే సమయంలో జేసీ కుటుంబానికి కూడా పట్టున్న తాడిపత్రిలో మాత్రం గెలుపోటములను అంచనా వేయలేని పరిస్థితి. 2019 ఎన్నికలకు ముందు వరకూ అది జేసీ బ్రదర్స్ అడ్డా. కానీ ఆ పేరును పెద్దారెడ్డి చెరిపేశారు. జేసీ సోదరులకు ఇక్కడ ఏమీ లేదని నిరూపించారు. ఐదేళ్లలో తనను తాను నాయకుడిగా నిరూపించుకునే ప్రయత్నం చేశాడు పెద్దారెడ్డి. నియోజకవర్గాన్ని వదలకుండా.. అక్కడే అంటిపెట్టుకుని ఉన్న పెద్దారెడ్డి తనను మరొకసారి ఆశీర్వదించాలని కోరుతున్నారు. సంక్షేమ పథకాలు అందరికీ అందాలంటే తనను గెలిపించాలని ఆయన ఇంటింటికీ తిరుగుతున్నారు. మరోవైపు గత ఎన్నికల్లో ఓటమి బాధతో కసితో ఉన్న జేసీ ఫ్యామిలీ ఈసారి కూడా జేసీ ప్రభాకర్ రెడ్డి కుమారుడైన అస్మిత్ రెడ్డిని బరిలోకి దించింది. గత ఎన్నికల్లో ఓటమి పాలయిన సానుభూతితో పాటు జేసీ బ్రదర్స్ కుటుంబానికి ఉన్న పట్టు కూడా తన గెలుపునకు ఉపయోగపడుతుందని అస్మిత్ రెడ్డి భావిస్తున్నారు. పెద్దారెడ్డితో పోలిస్తే తాను యువకుడిని కావడంతో తాను గెలిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పుకుంటూ ఇల్లిల్లూ తిరుగుతున్నారు. జేసీ కుటుంబానికి ఈ ఎన్నికల్లో ఒకే సీటు రావడం... అదీ తాడిపత్రి కావడంతో అందరూ తాడిపత్రిపైనే ఫోకస్ పెట్టారు. తలా ఒక దిక్కుకు వెళ్లి ప్రచారాన్ని చేస్తున్నారు. ఇక ఆర్థికంగా కూడా ఇటు వైసీపీ, అటు టీడీపీ నేతలు బలమైన వారు కావడంతో డబ్బులు తాడిపత్రి నియోజకవర్గంలో బాగానే ఖర్చవుతున్నాయంటున్నారు. జేసీకుటుంబం ఈసారి అస్మిత్ రెడ్డి గెలుపును ప్రెస్టీజియస్ గా తీసుకోగా, పెద్దారెడ్డి తనను ఖచ్చితంగా ప్రజలు దగ్గరకు తీసుకుంటారన్న గట్టి నమ్మకంతో ఉన్నారు. ఇద్దరూ ఆర్థికంగా, సామాజికంగా బలమైన వారే. బలం, బలగం కూడా ఇద్దరికీ సమానంగానే ఉంది.

# రెండు పార్టీలకు మింగుడు పడని స్థానాలు

కాకినాడ, ఏప్రిల్ 18,ఆంధ్రప్రదేశ్ లో కొన్ని నియోజకవర్గాలు కొన్ని పార్టీలకు పెట్టని కోటలు. అక్కడ ప్రత్యర్థులు గెలిచిన దాఖలాలు లేవు. ఎప్పుడు ఎంత బలంగా గాలి వీచినా సరే అక్కడ మాత్రం గెలుపు గుర్రం ఎక్కలేదు. అభ్యర్థులను మార్చినా.. అనేక అభివృద్ధి పనులు చేసినా.. సంక్షేమ పథకాలను అందించినా సరే ఆ నియోజకవర్గాలు మాత్రం పార్టీలకు మాత్రం దక్కడం లేదు. అక్కడ గెలవాలని చేస్తున్న ప్రయత్నాలు దశాబ్దాల తరబడి బెడిసికొడుతున్నాయే తప్పించి ఇంత వరకూ అక్కడ తమ గుర్తు గెలిచిన దాఖలాలు లేవు. దీంతో అధికార వైసీపీ, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు ఆ నియోజకవర్గాల్లో గెలవాలని చూస్తున్నాయి. అన్ని రకాలుగా ప్రయత్నాలు చే?స్తున్నాయి. మరి ఈసారైనా వీటిలో ఒక్కటైనా దక్కుతుందా? అన్నది మాత్రం? ంశ్రీబఆంధ్రప్రదేశ్ లో కొన్ని నియోజకవర్గాలు టీడీపీకి మింగుడుపడటం లేదు. పార్టీ ఆవిర్భావం నాటి నుంచి అక్కడ జెండా ఎగిరిన పాపాన పోలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, విభజన తర్వాత కూడా అక్కడ గెలుపు సాధించలేకపోవడానికి గల కారణాలను ఎంతగా వెతికినా కనిపించడం లేదు. టీడీపీకి పూతలపట్టు, రంపచోడవరం, రాజాం, శ్రీశైలం, నెల్లూరు రూరల్, పులివెందుల నియోజకవర్గాలున్నాయి. ఇక తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాత ఒకే ఒక్కసారి గెలిచింది.. అంటే పార్టీ ఏర్పడిన తొలినాళ్లలో గెలిచిన విజయవాడ పశ్చిమ, కోడుమూరు నియోజకవర్గాలున్నాయి. ఇప్పుడు విజయవాడ వెస్ట్ లో బీజేపీ పోటీ చేస్తుంది కాబట్టి ఈ ఎన్నికల్లోనూ టీడీపీ గెలిచే అవకాశం లేదు. రాజాం నియోజకవర్గంలో అభ్యర్థులను మార్చినా ఫలితం లేదు. ఈసారి నెల్లూరు టౌన్ లో గెలుస్తామన్న ధీమాతో ఉంది. యర్రగొండపాలెంలోనూ అభ్యర్థులను తరచూ మారుస్తూ ప్రయోగాలు చేస్తున్నా ప్రయోజం నిల్. ఇక వైసీపీకి కూడా అంతే. వైసీపీ ఏర్పడిన తర్వాత పూర్తి స్థాయిలో పోటీ చేసింది రెండు ఎన్నికల్లో మాత్రమే. 2014, 2019 ఎన్నికల్లో మాత్రమే వైసీపీ 175 నియోజకవర్గాల్లో పోటీ చేసింది. ఈ దశాబ్దకాలంలో వైసీపీ వైపు చూడని నియోజకవర్గాలు కూడా చాలానే ఉన్నాయి. జగన్ ప్రభంజనం గత ఎన్నికల్లో ఎంత వీచినా సరే.. మొన్నటి ఎన్నికల్లోనూ ఇక్కడ గెలవలేకపోవడంతో అక్కడ టీడీపీ పట్టు ఎలా ఉందో ఇకచెప్పాల్సిన పనిలేదు. ఎంత గింజుకున్నా అక్కడ ఫ్యాన్ గాలి వీయడం లేదు. అందుకు కారణాలపై ఎంతగా శోధించినా పార్టీ అగ్రనాయకత్వానికి అంతు చిక్కడం లేదు. ఎందుకని ఇక్కడి ప్రజలు తమ పార్టీని ఆదరించలేదని సర్వేలు చేయిస్తున్నప్పటికీ సరైన జవాబు మాత్రం వారికి దొరకడం లేదు. అలా వైసీపీకి చిక్కని అనేక నియోజకవర్గాలు రాష్ట్రంలో ఉన్నాయంటే అతిశయోక్తి కాదు.టెక్కలిలో ఇంత వరకూ వైసీపీ అడుగుపెట్టలేదు. అలాగే హిందూపురంలోనూ ఫ్యాన్ గాలి వీయలేదు. కుప్పం సంగతి సరే సరి. అక్కడ వైసీపీ ఇంతవరకూ గెలవలేదు. ప్రకాశం జిల్లా చీరాల నియోజకవర్గంలోనూ అంతే. ఇంత వరకూ అక్కడ వైసీపీ గాలి వీయలేదు. పర్చూరు నియోజకవర్గంలోనూ వైసీపీ గెలవలేకపోయింది. గన్నవరం నియోజకవర్గం కూడా వైసీపీకి అచ్చిరాలేదు. ఇచ్ఛాపురం, పెద్దాపురం, పాలకొల్లు, ఉండి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, కొండపి, రేపెల్లె, విజయవాడ తూర్పు నియోకవర్గాల్లోనూ వైసీపీ ఎంత మందిని మార్చినా ఇంత వరకూ గెలుపుబాట పట్టలేదు. వీటితో పాటు విశాఖ నగరంలోని విశాఖ ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్ లలో కూడా వైసీపీకి విజయం దక్కలేదు. మండపేట, రాజమండ్రిలలో కూడా జగన్ పార్టీ జయకేతనం ఎగురవేయలేదు. ఇలా ఉంది ఈ రెండు పార్టీలట్రాక్ రికార్డు. మరి ఈ సారైనా రెండు పార్టీలు తమ చరిత్రను తిరగరాస్తాయా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

## టెంపుల్ సిటీలో... ఆరని మంటలు

తిరుపతి, ఏప్రిల్ 18, ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. అన్ని పార్టీలు అభ్యర్థులను ఎంపిక చేసి ప్రచారంలో దూసుకుపోతున్నాయి. తిరుపతిలో మూడు పార్టీల్లో మనుషులు కలిసినా మనసులు కలవని పరిస్థితి నెలకొంది. అధినేతలు ఆదేశించినా నేతల మధ్య దూరం తగ్గకపోవడంతో ప్రచారం ప్రారంభం కాని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికీ ఆత్మీయ సమావేశాలకే కూటమి పరిమితం అయ్యింది.తిరుపతిలో కూటమి రాజకీయం కాక రేపుతోంది. పొత్తుల పంచాయితీ ఇంకా కొనసాగుతూనే ఉంది. తిరుపతి అసెంబ్లీ, పార్లమెంట్ రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు సైకిల్ పార్టీకి అవకాశం దక్కకపోవడం ఇబ్బందిగా మారింది. పార్టీ ఆవిర్భావం నుంచి తిరుపతి సెంటిమెంట్‌గా భావిస్తున్న తెలుగుదేశం పార్టీకి ఈ ఎన్నికల్లో సింబల్ లేకపోయింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనే తొలిసారి టీడీపీ గుర్తు ఈవీఎంల్లో కరువైంది.తిరుపతి అసెంబ్లీ పొత్తులో భాగంగా జనసేనకు, తిరుపతి పార్లమెంట్ టికెట్ బీజేపీకి కేటాయించడంతో టీడీపీ స్థానిక నాయకత్వం డీలాపడింది. కూటమి అభ్యర్థిగా తిరుపతి అసెంబ్లీకి జనసేన నుంచి ఆరణి శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా బీజేపీ నుంచి వరప్రసాద్ పోటీ చేస్తుండటంతో టీడీపీ స్థానిక నేతల నుంచి సహాయ నిరాకరణ ఎదురవుతోంది. దీంతో మూడు పార్టీల జెండాలతో ప్రచారం ప్రారంభం కాలేకపోతోంది. ఒకవైపు వైసీపీ దూకుడుగానే ప్రచారం చేస్తుండగా కూటమి అభ్యర్థులు మాత్రం ఇంకా ఆత్మీయ సమావేశాలు అలకలు తీర్చే పనిలోనే ఉన్న పరిస్థితి నెలకొంది. ప్రచారానికి దూరంగానే ఉన్న జనసేన, బీజేపీ అభ్యర్థులు టీడీపీతో పాటు సొంత పార్టీలోని అసమ్మతి నేతల్ని దారికి తెచ్చుకోలేక పోతున్నారు. వైసీపీ అభ్యర్థులు చేస్తున్న దూకుడు ప్రచారానికి కళ్లెం వేయలేకపోతున్నారు. టిడిపి, జనసేనలో ఉన్న అసమ్మతి నేతల ఇళ్లకు వెళ్లి బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు.సమావేశాలు, అలకలు తీర్చే పనిలోనే నిమగ్నమైన కూటమి అభ్యర్థులు ఎన్నికల కదనరంగంలో దిగని పరిస్థితి నెలకొంది. జనసేన అభ్యర్థి ఆరని శ్రీనివాసులుకు తిరుపతి జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్ సహకరించకపోగా టీడీపీ తిరుపతి ఇంచార్జ్ సుగుణమ్మ, ఇతర నేతల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. తిరుపతి టీడీపీలోని 12 మంది క్లస్టర్ ఇంచార్జులు, టీడీపీ టికెట్‌ను ఆశించిన ఆశావాహులు జేబి శ్రీనివాస్, ఊకా విజయ్ కుమార్ మొదటి నుంచి ప్రచారంలో దూరంగానే ఉన్నారు. ఈ మధ్యనే శ్రీకాళహస్తి పర్యటనలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని జనసేన అభ్యర్థి అరణి శ్రీనివాసులుకు సహకరించాలని ఆదేశించారు. అయినా చేతులు కలపని పరిస్థితి నెలకొంది. తిరుపతి టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ మినహా ఎవరూ ఆరని శ్రీనివాసులు వైపు చూడని పరిస్థితి ఏర్పడింది.మరోవైపు ఆరని శ్రీనివాసులుకు సొంత పార్టీలోనూ పూర్తి సహకారం అందడం లేదు. జనసేనలోని కొద్దిమంది మాత్రమే శ్రీనివాసుల వెంట నడుస్తున్న పరిస్థితి నెలకొంది. తిరుపతి జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆరని శ్రీనివాసులుకు సహకరించేది లేదని జనసేన హైకమాండ్‌కు తేల్చి చెప్పేశారట. ఇక, బీజేపీలోనూ ప్రచారం ఊపందుకోవడం లేదు. తిరుపతి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి వరప్రసాద్ కూడా చంద్రబాబు ప్రజాగళంలో, తిరుపతిలో బీజేపీ నిర్వహించిన ఆత్మీయ సమావేశాల్లో మినహా ఎక్కడా కనిపించని పరిస్థితి నెలకొంది. ప్రచారంలోనూ ఎక్కడా కనిపించ పోవడంతో వైసీపీ దూకుడు ప్రచారానికి దీటుగా కూటమి అభ్యర్థులు జనం ముందుకు రాలేకపోతున్న పరిస్థితి నెలకొంది. దీంతో అటు టీడీపీ ఇటు జనసేన కేడర్ లో స్తబ్ధత నెలకొంది.

## కళ్యాణదుర్గంలో ఉద్రిక్తత

అనంతపురం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎన్నికల ప్రచారంలో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఇరువర్గాల ఘర్షణతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రచార వాహనానికి దారి విషయంలో గొడవ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ రమేష్ కు గాయాలయ్యాయి.కళ్యాణదుర్గం మున్సిపల్ పరిధిలోని 12వవార్డులో టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అదే సమయంలో వైసీపీ నేత ఉమామహేశ్వర నాయుడు కూడా ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నేతకు చెందిన ప్రచార రథం టీడీపీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వార్డులోకి రావడంతో గొడవ మొదలైంది. ప్రచారంలో ఇరువురు నేతలు ఒకరికి ఒకరు ఎదురు కావడంతో మాటల యుద్ధం నెలకొంది. మాటా మాటా పెరిగడంతో వైసీపీ, టీడీపీ నేతలు ఒకరిపై ఒకరు దాడికి దిగారు. ఈ దాడిలో మాజీ మున్సిపల్ చైర్మన్ వైపీ రమేష్ స్పృహ తప్పి పడిపోయారు. దీంతో హుటాహుటిన ఆయనను చికిత్స నిమిత్తం అనంతపురంకు తరలించారు. ఇరు వర్గాల గొడవ తారాస్థాయికి చేరడంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగి.. ఇరు పార్టీల నేతలను చెదరగొట్టారు.

## జనసేనాని ఎందుకిలా...





విజయవాడ, ఏప్రిల్ 18, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు జనసైనికుల నుంచి సూటి ఎదురవుతున్న ప్రశ్న ఇది. ఒకవైపు తాను జూన్ 4వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తానని, ముఖ్యమంత్రిగా తొలిసంతకాన్ని వాలంటీర్ల వ్యవస్థను తిరిగి పునరుద్ధరించే ఫైలుపై పెడతానని వైసీపీ అధినేత జగన్ చెబుతున్నారు. అదే సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు కూడా తాను జూన్ 4వ తేదీన నాలుగువేల రూపాయల పింఛను పై సంతకం చేస్తానని, వాటిని ఇంటి వద్దకు అందించేలా చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. కానీ అదే సమయంలో జనసైనికులు ఆశించినట్లు .. తొలి సంతకం మాట పవన్ నోటి నుంచి వినిపించకపోవడంతో వారు నిరాశకు గురవుతున్నారు. కేవలం బీఫారాలపై తొలి సంతకాలకే పరిమితయ్యేటట్లు కనిపిస్తుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి ఆంధ్రప్రదేశ్ లో కూటమి ఏర్పడిన తర్వాత జనసేన పార్టీ అరవైకి పాగా స్థానాలను తీసుకుంటుందని భావించారు. అదే సమయంలో తనకంటూ ఒక వ్యూహమందని కూడా పవన్ చెబుతూ వస్తుండటంతో సీట్ల విషయంలో పవన్ తగ్గడని అందరూ భావించారు. ఫిఫ్టీ ఫిఫ్టీ గా ముఖ్యమంత్రి పదవిని అయినా పంచుకుంటారని పార్టీ నేతల నుంచి అభిమానుల వరకూ ఆశించారు. టీడీపీ అధినేత చంద్రబాబు తన అవసరానికి పొత్తు కుదుర్చుకోవడంతో జనసేనాని ఈసారి గట్టిగానే సీట్లను కోరతారని అనుకున్నారు. కానీ ఏమయిందో ఏమో.. తెలియదు కానీ.. మొదట 24.. ఆ తర్వాత 21.. స్థానాలకు జనసేన పోటీ చేసే స్థానాలు పడిపోయాయిఆ స్థానాల్లో కూడా అసలు సిసలైన జనసేన నేతలకు సీట్లు దక్కలేదు. టీడీపీ, వైసీపీ నుంచి వచ్చిన వారికే సీట్లు కేటాయించడంతో జనసైనికుల్లో ఒకరకమైన నిర్లిప్తత ఏర్పడింది. దీనికా మనం ఇంత కష్టపడేది? అన్న తరహాలో వారి మనోభావాలున్నాయి. తాము గత కొన్నేళ్లుగా కష్టపడి నియోజకవర్గంలో పార్టీ కోసం పనిచేసినా చివరకు తమకు సీటు రాకపోవడంతో అనేక మంది నేతలు రాజీనామా బాట పడుతున్నారు. అసలే ఉన్నది కొద్దిమంది నేతలు. ఆ నేతలు కూడా పార్టీని వీడిపోయే పరిస్థితి నెలకొంది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, కైకలూరు, అవనిగడ్డ జనసేన నేతలు రాజీనామా బాట పట్టారు. తాము పార్టీ కోసం ఎందుకు ఇన్నాళ్లు కష్టపడ్డామని, గుర్తింపులేని చోట ఉండటమెందుకని వారు ప్రశ్నిస్తున్నారు.విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నేత పోతిన మహేష్ అయితే ఏకంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ పైనే విమర్శలు చేశారు. తాను ఆస్తులు అమ్ముకుని జెండాను నియోజకవర్గంలో నిలబెడితే చివరకు తనను నమ్మించి మోసం చేశారంటూ ఆయన ఫైర్ అయ్యారు. చంద్రబాబు, బీజేపీ నేతలకు పట్టని రాష్ట్రాభివృద్ధి ఒక్క పవన్ కల్యాణ్ కే పట్టిందా? అని ప్రశ్నిస్తున్నారు. త్యాగాలు వాళ్ల చేయకుండా జనసేన నేతలనే చేయాలని చెప్పడం ఎంతవరకూ సబబని ఆయన నిలదీస్తున్నారు. ఇలా చాలా నియోజకవర్గాల్లో పవన్ కల్యాణ్ కు జనసైనికుల నుంచి ప్రశ్నలే ఎదురవుతున్నాయి. మరి కొందరు నేతలు పార్టీని వదలి వెళుతున్నారు. ఈ ప్రశ్నలకు ఆయన నుంచి సమాధానం రాకపోయినా.. ఎన్నికలకు ముందే గాజు గ్లాసులో టీ ఒలికిపోయిందన్న కామెంట్స్ నెట్టింట వినబడుతున్నాయి.

## రాయి దాడి కేసులో నిందితుడు అరెస్ట్

విజయవాడ, ఏప్రిల్ 18 సీఎం జగన్ పై రాయి దాడి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో అనుమానితుడిగా ఉన్న సతీష్ (ఏ1) అనే యువకుడిని విజయవాడ అజిత్ సింగ్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం అతన్ని కోర్టులో హాజరుపరిచారు. సీఎంపై రాయి విసిరింది అతనేనని పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటివరకూ ఈ కేసుకు సంబంధించి సింగ్ నగర్ వడ్డెర కాలనీకి చెందిన ఐదుగురు అనుమానితులను విచారించిన విషయం తెలిసిందే. అటు, సీఎంపై రాయి దాడి వ్యవహారానికి సంబంధించి విజయవాడ కోర్టులో పిటిషన్ దాఖలైంది. పోలీసుల అదుపులో ఉన్న వారి వివరాలు తెలపాలని న్యాయవాది సలీం ఈ పిటిషన్ దాఖలు చేశారు. కాగా, విజయవాడలో ఈ నెల 13న 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర చేస్తుండగా.. సీఎం జగన్ పై సింగ్ నగర్ వద్ద రాయి దాడి జరిగింది. దీనిపై విచారించేందుకు విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. సీసీ ఫుటేజీ, వీడియోల ఆధారంగా అనుమానితులను ప్రశ్నించిన పోలీసులు.. చివరకు సతీష్ అనే యువకున్ని నిందితునిగా గుర్తించి అరెస్ట్ చేశారు.

## భారతదేశ తొలి అంతరిక్ష ఉపగ్రహం ఆర్యభట్ట


Aryabhata Satellite (1975)

-సోవియట్ భూభాగం నుంచి
ప్రయోగించింది ఈరోజే

ఆర్యభట్ట భారతదేశం తయారుచేసిన మొట్టమొదటి కృత్రిమ ఉపగ్రహం. ప్రాచీన భారత ఖగోళశాస్త్రవేత్త, గణితశాస్త్రజ్ఞుడు, జ్యోతిష్కుడూ అయిన ఆర్యభట్ట జ్ఞాపకార్థం ఈ ఉపగ్రహానికి ఆర్యభట్ట అని నామకరణం చేసారు.1975 సంవత్సరం నాటికి భారతదేశానికి ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టే సాంకేతిక విజ్ఞానం అందుబాటులో లేదు.అందువలన అప్పటికి భారతదేశానికి మిత్రదేశమైన సోవియట్ యూనియన్ సహకారంతో వారి దేశంలోని అతరిక్ష ప్రయోగ కేంద్రం నుండి ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ప్రయోగించారు. అంతరిక్ష విజ్ఞానంలో పరిణతి, అభివృద్ధి సాంధించటం కోసం, ఆర్యభట్ట ఉపగ్రహాన్ని భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తయారు చేసింది. ఆర్యభట్ట ఉపగ్రహాన్ని సోవియట్ యూనియన్ లోని కాపుస్తిన్ యార్ లోని అంతరిక్ష వాహన ప్రయోగ కేంద్రం నుండి కాస్మోస్-3యం అనే ఉపగ్రహ వాహక రాకెట్ సహాయంతో 1975 ఏప్రిల్ 19 న విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టారు.ఈ ఉపగ్రహ ప్రయోగం నిమిత్తమై ఇండియా, సోవియట్ యూనియన్ మధ్య యు ఆర్ రావు సారథ్యంలో 1972 లో అంగీకారం కుదిరింది. ఉపగ్రహం ప్రయోగించినందుకు ప్రతి ఫలంగా సోవియట్ యూనియన్ భారత రేవుల నుండి, ఓడల నుండి లాచింగ్ వాహనాల జాడలు పట్టుటకు (ట్రాకింగు) వారికి భారతదేశం అనుమతి ఇచ్చింది.96.46 నిమిషాల ప్రదక్షిణ కాలం పట్టు కక్ష్యలో, 611 కిలోమీటర్ల అపోజీ (భూమినుండి ఎక్కువదూరం), 568 కిలోమీటర్ల పెరిజీ (భూమినుండి దగ్గరిదూరం) ఎత్తులో, 50.6 డిగ్రీల ఏటవాలులో ఉండే కక్ష్యలో ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టారు. ఈ ఉపగ్రహ ప్రయోగ ఉద్దేశం ఎక్సు కిరణాల అధ్యయనం , భౌతిక, రసాయనిక విధానాధ్యయనం, సూర్య సంబంధిత విజ్ఞాన అధ్యాయనం. ఈ ఉపగ్రహం 1.5 మీటర్ల వ్యాసంతో, 26 పార్శ్వాలు కలిగి ఉంటుంది. ఉపగ్రహపు పైని, క్రింది భాగాలు మినహాయించి అన్ని పార్శ్వాల మీద సౌర ఫలకాలు అమర్చారు. ప్రయోగించిన నాలుగు రోజుల తరువాత, 60 ప్రదక్షణలు పూర్తయిన తరువాత, ఉపగ్రహంలో విద్యుదుత్పత్తిలో లోపం వలన, ఇది పనిచెయ్యడం మానివేసింది. సోవియట్ యూనియన్ మీడియా వార్తల ప్రకారం ఈ ఉపగ్రహం అటు తరువాత కూడా కొంతకాలం వరకు పనిచేసి సమాచారాన్ని పంపినట్లు తెలుస్తున్నది. ఈ ఉపగ్రహం తిరిగి 1992 ఫిబ్రవరి 11 న భూవాతావరణంలో ప్రవేశించింది.

## ఇంటింటా ప్రచారంలో దూసుకెళ్తున్న ఫయాజ్ భాష...

తాడిపత్రి, ఏప్రిల్ 18,తాడిపత్రి పట్టణంలోని 2,3,4,వ వార్డులలో వైఎస్ఆర్ పార్టీ గెలుపు కోసం ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఫయాజ్ భాషా, వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి మెయిన్ బజార్, ఏటిగడ్డ పాలెం కాలనీలలో ఫయాజ్ భాష ఇంటింటా ఎన్నికల ప్రచారంలో ఆయన దూసుకెళ్తున్నారు. రానున్న ఎన్నికల్లో మరొకసారి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వక్ఫోర్డు వైస్ ప్రెసిడెంట్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో యువకుల మధ్య ఘర్షణ

ప్రొద్దుటూరు,ప్రొద్దుటూరులో యువకుల మధ్య ఘర్షణ చెలరేగింది. సురేష్ (సైమోన్)..సందీప్ లపై మణి అనే వ్యక్తి కత్తితో దాడి జరిపాడు. ఈశ్వర్ రెడ్డి నగర్ కు చెందిన సురేష్.. సందీప్ లపై మణి కత్తితో దాడి చేసాడు. అక్రమ సంబంధమే కారణం స్థానికులు అంటున్నారు. బాధితులిద్దరూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## కల్వర్టును ఢీకొన్న ప్రైవేటు బస్సు..ఇద్దరు మృతి

కర్నూలు కర్నూలు ఓర్వకల్లు మండలం పూడిచెర్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తెల్లవారుజామున శ్రీ కార్తీక్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కల్వర్టు ను బలంగా ఢీకొనింది.ప్రమాదంలో బస్సు డ్రైవర్ శ్రీనివాసులు, ప్రయాణికుడు మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉనట్లు సమాచారం.రాత్రి తిరుపతి నుండి హైదరాబాద్ కు వెళ్తుండగా ఘటన జరిగింది. తెల్లవారుజామున కావడంతో డ్రైవర్ నిద్ర మత్తులో ఉందట కలవటం ఢీకొన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.డివైడర్ ఢీకొన్న బస్సును క్రేన్ సహాయంతో నన్నూరు టోల్ ప్లాజా సిబ్బంది పక్కకు తీశారు.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఓర్వకలు ఎస్సై రాజారెడ్డి తెలిపారు.

## జనసేనకు బొంతు రాజీనామా

కోనసీమ, కోనసీమ జిల్లాలో జనసేనకు మరో షాక్ రాజోలు జనసేన పార్టీకి బొంతూ రాజేశ్వరరావు రాజీనామా చేశారు. కొత్త రాజేశ్వరరావుతో పాటు జనసేన సర్పంచ్ ఆకర్ శ్రీనివాస్ మరియు ముఖ్య నాయకులు రాజీనామా చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదని దీంతో జనసేన పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బొంతు రాజేశ్వరరావు ప్రకటించారు. రాజోలు నియోజకవర్గం నుంచి జనసేన టికెట్ బొంతరాజేశ్వరరావు ఆశించారు. అయితే టికెట్ దేవా వరప్రసాద్ కి రావడంతో ఆయన నిరాశ చెందారు. ఈరోజు జగన్మోహన్ రెడ్డి సమక్షంలో మళ్లీ వైసీపీలో చేరనున్నారు.

## ప్రజా దర్బార్ నిర్వహించి సమస్యల పరిష్కరిస్తా- విజయసాయిరెడ్డి

నెల్లూరు ,నెల్లూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి నెల్లూరు నగరంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ ఫ్యాను గుర్తుకు ఓటెయ్యాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి నియోజకవర్గంలో ప్రజా దర్బారు నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. నెల్లూరు నగర ట్రాఫిక్ ను నియంత్రించేందుకు ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. సంక్షేమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలా ముందుకు సాగుతుందో అభివృద్ధిలో మరొక అడుగు ముందుకేస్తామన్నారు. అసెంబ్లీ అభ్యర్థిగా ఖలీల్ అహ్మద్ కు ఎంపీ అభ్యర్థిగా తనకు ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## రామనవమి ఊరేగింపులో విద్యుత్ షాక్

ఒకరు మృతి?పది మందికి గాయాలు

పులివెందుల పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లి మండలం రామిరెడ్డి పల్లె లో శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామంలో స్వామి వారిని ఊరేగిస్తుండగా విద్యుత్ షాక్ తగిలి విషాదం నెలకొంది. గురువారం ఉదయం తెల్లవారుజామున సంఘటన జరిగినది. చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తి మృతి చెందాడు. మరో 10 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. కొంత మంది ని మెరుగైనచికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

## జర జాగ్రత్త.. తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం : వాతావరణ శాఖ



హైదరాబాద్ : తెలంగాణలో గురు, శుక్రవారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వడగాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. రాగల మూడు రోజులు కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. శనివారం ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది.నిన్న మన్నార్ గల్ఫ్ నుఎంచి దక్షిణ తెలంగాణ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ. ఎత్తులో కొనసాగిన ద్రోణి.. గురువారం కోమరిన్ ప్రాంతం నుంచి అంతర్గత తమిళనాడు, రాయలసీమ మీదుగా దక్షిణ తెలంగాణ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో కొనసాగుతోందని వాతావరణ శాఖ తెలిపింది.

## పరీక్ష సరిగా రాయలేదని విద్యార్థికి వాతలు వచ్చేలా కొట్టిన ఉపాధ్యాయుడు

హైదరాబాద్ : పరీక్ష సరిగా రాయలేదని విద్యార్థిని ఒంటిపై వాతలు వచ్చేలాఓ ఉపాధ్యాయుడు చితకబాదాడు. ఈ అమానవీయ సంఘటన నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని మాతశ్రీ పాఠశాలలో చోటుచేసుకుంది. పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న బొడ్డుపల్లి త్రిశూల్ తెలుగు పరీక్ష సరిగా రాయలేదన్న కారణంతో ఉపాధ్యాయుడు కర్రతో కొట్టడంతో బాలుడి ఒంటిపై వాతలు పడ్డాయి. గమనించిన బాలుడి తాత ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ప్రిన్సిపాల్ సంబంధిత ఉపాధ్యాయుడిని విధుల్లో నుంచి తొలగించినట్టు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా చూసుకుంటామని తెలిపారు.

## బీసీ జనార్దన్ రెడ్డికి మద్దతు తెలిపిన యంఆర్పి ఎస్ నాయకులు.



శ్రీ ప్రస్థానం న్యూస్ / బనగానపల్లె ఏప్రిల్ 18 :- బనగానపల్లె నియోజకవర్గం లోని కొలిమిగుండ్ల మండలం యంఆర్పి ఎస్ నాయకులు తమ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ జనార్దన్ రెడ్డికి మద్దతు తెలిపి సత్కరించిన కొలిమిగుండ్ల మండల యంఆర్పి ఎస్ నాయకులు. ఈ సందర్భంగా యంఆర్పి ఎస్ నాయకులు మాట్లాడుతూ మాదిగల నాయకుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు టీడీపీకి మద్దతుగా ఎన్నికల్లో ప్రచారం చేసి బీసీ జనార్దన్ రెడ్డి ని గెలిపించుకుంటామని తెలిపారు.వైస్ జగన్ మాదిగలను దారుణంగా మోసం చేసాడని . 22-10-2010 లో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా దేశ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు లేఖ రాశావు. ఎస్సీ వర్గీకరణ వై.యస్. రాజశేఖర్ రెడ్డి కళ అన్నావు... నీకు అధికారం వచ్చిన 5 సంవత్సరాల్లో ఒక్కసారి కూడా ఎస్సీ వర్గీకరణ గురించి మాట్లాడలేదు. 2019 లో గెలిచిన తర్వాత అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని మాట్లాడినావు. 30 సంవత్సరాల ఆకాంక్షకు సంబంధించి సుప్రీం కోర్టులో విచారణ జరుగుతున్న సమయంలో అన్ని రాష్ట్రాలు వర్గీకరణకు అనుకూలంగా న్యాయవాదులను నియమిస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి న్యాయవాదిని నియమించలేదు.మీరు మాదిగలకు తీరని అన్యాయం చేసారని అన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ ఎంపికైన సెయింట్ జోసెఫ్ స్కూల్ ' ఎంపిక

### - ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ గీతా.



శ్రీ ప్రస్థానం న్యూస్ / కోవెలకుంట్ల ఏప్రిల్ 18 :- కోవెలకుంట్ల మండలంలో ని స్థానిక పట్టణంలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ వారు నిర్వహించే సమ్మర్ కోచింగ్ క్యాంపు కు ఎన్నిక అయినట్లు ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ గీతా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ నంద్యాల వారి ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ కి స్కూల్ ఎన్నుకోబడ్డం చాలా సంతోషమని ఆమె అన్నారు. ఈ అవకాశాన్ని కోవెలకుంట్ల పట్టణంమరియు చుట్టు ప్రక్కల గ్రామాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపు మే నెల ఒకటవ తేది మే 29 వరకు క్యాంపు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఇందులో ఫిజికల్ ట్రైనింగ్ ఢ ఎక్సర్సైజెస్ మరియు వాలీబాల్ , బ్యాట్మెంటన్ , బేస్బాల్ అండ్ కరాటే కలవు, కనుక పిల్లలు అందరూ ఒక ఆధార్ కార్డు ఫోటో తీసుకొని రావలెను , కోచింగ్ క్యాంప్ అనంతరం విద్యార్థి విద్యార్థులకు సర్టిఫికెట్ కలదు ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ హర్ష , కోచ్'లు అక్బర్ అండ్ చౌడయ్య, కరాటి మాస్టర్ సుధీర్ వారిచే ప్రధానోపాధ్యయులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.

## మళ్లీ మా జగనన్న నే గెలిపిస్తాం

### : వాలంటీర్లు143 మంది వాలంటీర్లు రాజీనామా

శ్రీ ప్రస్థానం-గడివేముల- ఏప్రిల్ 19:- ప్రజలకు మద్దతుగా వై.యస్జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలనే ఆశయంతో పాణ్యం నియోజకవర్గం, గడివేముల మండలానికి సంబంధించిన అన్నీ గ్రామాలలో ఇప్పటివరకు 143 మంది వాలంటీర్లు గురువారం తమ విధులకు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరే విధంగా వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేశారని ఇప్పుడు ఎన్నికల నేపథ్యంలో వాలంటీర్లు రాజీనామా లేకుండా ఎక్కడ ఏ పని చేయకూడదని నియమ నిబంధనలో ఉన్న కారణంగా మేమంతా రాజీనామా చేస్తున్నామని ఇదంతా జగన్ అన్న కోసమే చేస్తున్నామని తిరిగి ముఖ్యమంత్రిగా ఆయనని గెలిపించుకుంటామని వారు తెలిపారు.

GOVERNMENT OF ANDHRA PRADESH

గ్రామ వాలంటీర్

## రామచంద్రా పురం లో టిడిపి.కి ఊహించని షాక్..

### భూమా ముఖ్య అనుచరుడు మాజీ సర్పంచ్ తలారి చౌడయ్య, టిడిపి,నీ వీడి వైసీపిలోకి చేరిక...





దొర్నిపాడు,ఏప్రిల్:18, శ్రీ ప్రస్థానం న్యూస్:- మండల పరిధిలోని రామచంద్రా పురం గ్రామం ఒకప్పుడు తిడిపి కి కంచు కోట లాంటిదని అలాంటి కోటలో టిడిపి కి ఊహించని బారీ షాక్ తగిలి బీటలు వారింది.. గ్రామ వైసిపి నాయకులు రమణారెడ్డి, దోన పుడి దయానంద రావు, వెంకట్రామి రెడ్డి,సుబ్బారెడ్డి,ల అధ్వర్యంలో సుమారు 30 సం " లుగా భూమా కుటుంబంతో అత్యంత సన్నిహితంగా ఉంటూ టిడిపి లో కొనసాగుతున్న మాజీ సర్పంచ్ తలారి చౌడయ్య,కాంతమ్మ,ప్రసాద్,లు మాజీ ఎంపిటిసి. నేతి పాటి బలరాం మరియు మాజీ సర్పంచ్ సాయమ్మ ,లతో సహా సుమారు 75 కుటుంబాలు ఏ.పి.జలవనరుర శాఖ సలహదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, భూమా కిషోర్ రెడ్డి,,ల సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో గురువారం నాడు చేరడం జరిగిందన్నారు.. వీరందరికి కూడా ఏ పి. జలవనురుల శాఖ సలహదారు గంగుల, భూమా కిషోర్ రెడ్డి,లు వైసిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.. వైసిపి తీర్థం పుచ్చుకున్న అనంతరం చౌడయ్య మాట్లాడుతూ 30 సం "లుగా భూమా కుటుంబంతో పాటు పయనిస్తూ తెలుగుదేశం పార్టీ జెండాను మోస్తూ ఎనలేని కృషి చేసినను పార్టీ లో తగిన గుర్తింపు లేకపోవడం వల్ల వైసిపి లో చేరినట్లు వెల్లడించారు... ఈ ఐదేళ్ళ కాలంలో జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితు లై వైసిపి లో చేరామన్నారు... ఎమ్మెల్య గంగుల విజేంద్రా రెడ్డి , గెలుపు కోసం అహర్నణీయలు కృషి చేస్తామని అన్నారు..సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మన రాష్ట్రానికి జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగుల సుదర్శన్ రెడ్డి, ఎంపిపి.గోపవరం అమర్నాథ్ రెడ్డి,యాదవ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు యాదవ్, సింగిల్ విండో చైర్మన్ భూమా చెంచి రెడ్డి, మండల సచివాల యం కన్వీనర్ శివా రెడ్డి, శ్రీ పతి ప్రసాద్, ప్రముఖ కాంట్రాక్టర్ శివరాం రెడ్డి, ఎల్. చంద్ర శేఖర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,బి. లక్ష్మి కాంతం రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, డీలర్ శివుడు,వై. నర్సి రెడ్డి, పాదం శీను, భూమా శ్రీనివాస రెడ్డి,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## ఆళ్లగడ్డలో వైసీపీ జెండా ఎగరడం ఖాయం.

### ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న గంగుల సారికమ్మ .



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-త్వరలో జరగనున్న ఎన్నికలలో కూటమి పేరుతో ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా ప్రజల ఆశీర్వాద బలంతో ఆళ్లగడ్డలో వైసీపీ జెండా ఎగరవేయడం ఖాయమని గంగుల సారికమ్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కోటకొండ, కె కొత్తూరు గ్రామాల్లో గురువారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ వైసిపి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తూ సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్ళీ గంగుల బిజేంద్రా రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రజల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందని అర్హులైన ప్రతి ఒక్కరికి మరల మరల సంక్షేమ పథకాలు అందజేసేందుకు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని అందుకు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఆళ్లగడ్డ వైసిపి అభ్యర్థి తన భర్త గంగుల బిజేంద్ర రెడ్డిని మళ్లీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగిందని ఆమె తెలిపారు. ఆమె వెంట ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ దేగాని వెంకటేష్, వైసీపీ నాయకుడు రామకృష్ణ, సంజీవకర్ణ ,అంకన్న స్వామి దాసు, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## జనసేనలోకి పరవాడ సర్పంచ్ సిరి పురపు





అనకాపల్లి జిల్లా పరవాడ మండలం శ్రీ ప్రస్థానం:-పరవాడ లో వైసీపీ పార్టీ కి కోలుకోలేని దెబ్బ తగిలింది. పరవాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ఆయన అనుచర గణం భారీ సంఖ్యలో పెందుర్తి అసెంబ్లీ జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ రమేష్ బాబు కండువా కప్పి సాధరంగా పార్టీ లోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నా జీవితంలో గుర్తుండిపోయే రోజు, నాకు అత్యంత ఆప్తుడు, నేను అన్నా అని పిలుచుకునే నాయకుడు అప్పలనాయుడు పార్టీలో చేరడం నాకు కొండంత బలం అని అన్నారు. అప్పలనాయుడు అన్న నాకు తెలిపిన ప్రధాన సమస్యల్లో పరవాడ పరిసర ప్రాంతాలలో, చెరువుల్లో ఫార్మా కాలుష్యం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లాంటి సమస్యలను నేను ఎంఎల్ఏ గా గెలిచి తప్పక తీరుస్తానని తెలిపారు. వచ్చే నెల 13వ తారీఖున జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీరందరూ ఉమ్మడి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ మారిన వారిలో పెద్ద చెరువు ఆయకట్టు దారుల సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీను, వార్డు సభ్యులు సిరిపురపు చిట్టమ్మ నాయుడు, గండి ఈశ్వరరావు, గెడ్డం లక్ష్మి రామారావు, సిరిపురపు రాజేష్, పాల సంఘం మాజీ అధ్యక్షులు కూండ్రపు చినబాబు, మాజీ వార్డు సభ్యులు రెడ్డి ఎర్నాయుడు, బండారు సత్యం, సీనియర్ నాయకులు గండి గోవింద, చీపురుపల్లి సన్యాసిరావు, చిరికి అప్పారావు, వేచలపు సత్యం, రాజన సత్యం, సిరిపురపు అయ్యబాబు బండారు రాజు, చుక్క గోపి, బొడ్డు కోటిబాబు, పైల సురేష్, పైల శ్రీను, పైల జోగినాయుడు లతో పాటు సుమారు 500 మంది సిరిపురపు అప్పలనాయుడు అనుచరులు జనసేన పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి సిఎం రమేష్ సోదరుడు శ్రీనివాస్ నాయుడు, మాజీ జడ్పీటీసీ పైల జగన్నాథరావు, తాణం సర్పంచ్ కన్నూరు వెంకటరమణ, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల ముత్యాలు, బొద్దపువానిపాలెం సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ కాసులు, రావాడ సర్పంచ్ వోటూరు సన్యాసినాయుడు, జనసేన నాయకులు బుగిడి రామ గోవింద్, బొద్దపు అయ్యబాబు, చుక్క నాగు, పెద్దిశెట్టి రామారావు, పెదిశెట్టి సత్యారావు, టీడీపీ నాయకులు పైల రామచంద్రరావు, బోండా తాతారావు, బీజేపీ నాయకులు గండి నమోబాబు, కూండ్రపు సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ , కేసు నమోదు.

శ్రీ ప్రస్థానం న్యూస్ / కోవెలకుంట్ల ఏప్రిల్ 18 :- కోవెలకుంట్ల మండలంలో ని స్థానిక పట్టణంలోని గడ్డ వీదిలో తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన ముక్కామల్ల పెద్దిరెడ్డి ఇంట్లో తేది 23.03.2024 రాత్రి తన కుటుంబం తో పాటు ఇంటికి తాళం వేసి ఇంటిపైన పడుకున్నారని, ఉదయం చూడగా ఇంటి తాళం పగులగొట్టబడి ఉండి, ఇంట్లో బీరువాలో ఉన్న సుమారు 1 వా కేజీల వెండి పూజ వస్తువులను గుర్తు తెలియని దొంగలు దొంగాలించినారు అని బాధితుల పిర్యాదు మేరకు ఈ రోజు 18.04.2024 తేదిన కేసు నమోదు చేయడమైనది సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు..

## టిడిపి నుంచి వైసీపీలో చేరిక.

### పార్టీలో చేరిన వారితో గంగుల.



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని చిలకలూరు గ్రామంలో టిడిపి నుంచి వైసీపీలో చేరారు. గురువారం ఆళ్లగడ్డ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి గంగుల బ్రీజేంద్రారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, విజయ పాల డైరీ డైరెక్టర్ గంగుల విజయ సింహారెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన కుళాయి రెడ్డి, చిన్న కుళాయి రెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు చెందిన టిడిపి నాయకులు వైసిపిలో చేరారు. సంజప్ప, తోకల నరసింహులు పెద్ద రామ పుల్లన్న, చిన్న రామ పుల్లన్న, జమాల్ వలి, బోయ బాలుడు గొల్ల నాగరాజు, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ వైసిపి ఎమ్మేల్యే అభ్యర్థి గంగుల విజేంద్రా రెడ్డిని అత్యదిక మెజార్టీ తో గెలిపించండి....

### గంగుల అవంతికా రెడ్డి..





దొర్నిపాడు,ఏప్రిల్:18, శ్రీ ప్రస్థానం న్యూస్ :- మండల పరిధిలోని క్రిష్టి పాడు గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ బి శివరామిరెడ్డి, ఆధ్వర్యం లో గంగుల అవంతిక రెడ్డి, వైసిపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా శ్రీమతి గంగుల అవంతిక రెడ్డి, మాట్లాడుతూ జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో మంచి జరిగిందని అనిపిస్తే తప్పని సరిగా రానున్న ఎన్నికల్లో ఆళ్లగడ్డ వైసిపి ఎమ్మేల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్నా గంగుల విజేంద్రా రెడ్డి,కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అనంతరం గ్రామ సర్పంచ్ బి శివరామిరెడ్డి ఆధ్వర్యం లో టిడిపి నీ వీడి సుమారు 10 కుటుంబాలు గంగుల అవంతిక రెడ్డి, సమక్షం లో వైసిపి లో చేరారు..వీరందరికి వైసిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి గోపవరం అమర్నాథ్ రెడ్డి, జెడ్ పి టి సి. శకుంతల రెడ్డి,యాదవ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు యాదవ్, సింగిల్ విండో చైర్మన్ భూమా చెంచి రెడ్డి, ఉపసర్పంచ్ ఎం.మహేష్, మాజీ సర్పంచ్ ఉసేనయ్య, కొండాపురం సర్పంచ్ పి. మదవి లత, దొర్నిపాడు ఎంపీటీసీ పి. లక్ష్మి దేవి,వైసిపి నాయకులు పల్లె శివ శంకర్ రెడ్డి, పల్లె ప్రసాద్ రెడ్డి, పల్లె ప్రసాద్ రెడ్డి, పల్లె ఈబూది రెడ్డి,బి. పెద్ద పుల్ల రెడ్డి, బి.చిన్న పుల్లా రెడ్డి,బి. విశ్వనాథ రెడ్డి,ఎస్. జిలానీ బాషా, విష్ణువర్ధన్ రెడ్డి,బి. లక్ష్మి కాంతం రెడ్డి, శాంతయ్య, బోయ చిన్న మద్దిలేటి, ఎస్.చిన్న బాషా, ఎస్ . బాషా,గగ్గర కిషోర్, టి.లక్ష్మి పతి, ఎం.మావలి,మంద లురి ఇమామ్ హుస్సేన్,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## ఉపాధి హామీ పథకం కూలీలకు వరం...

### మండల ఎంపీడీఓ.పి.వి. సుబ్బా రెడ్డి..

దొర్నిపాడు ఏప్రిల్ 18 శ్రీ ప్రస్థానం న్యూస్:- రెక్కాడితే డొక్కాడని పేదప్రజల కోసం వలసలు నివారించేందుకు గాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తం గా కలిసి నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేదలకు ఒక వరం లాంటిదని మండల ఎంపీడీఓ.పి.వి. సుబ్బా రెడ్డి.పేర్కొన్నారు.. గురువారము నాడు మండల ఎంపీడీఓ ఆదేశాల మేరకు మండలంలోని క్రిష్టి పాడు గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనులను క్షేత్ర స్థాయిలో టెక్నికల్ అసిస్టెంట్, బషీర్,క్షేత్ర సహాయకులు బి. మహమ్మద్ పరిశీలించారు.. అనంతరము కూలీల హాజరు పట్టీని క్షుణ్ణంగా పరిశీలించారు... ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఉపాధి హామీ పథకం పనులకి సకాలంలో కూలీల అందరూ వచ్చేలా చూడాలనీ.. జాబ్ కార్డ్ కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజుల వరకు ఉపాధి హామీ పనులు కల్పించాలని...ఉపాధి కూలీలు పని చేసే ప్రదేశాల్లో తప్పని సరిగా త్రాగు నీరు, టెంటు, వంటి మౌలిక సదుపాయాల కల్పించేలా చర్యలు తీసుకోవాలని క్షేత్ర సహాయకులు బి. మహమ్మద్, కు సూచించారు.. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం కూలీలచే పనులను నిర్వహించి పెంచిన కూలీల ప్రకారం సకాలంలో వేతనాలు వచ్చేలా చూడాలనీ.. రోజు వారీ కూలీల సంఖ్య పెంచాలని...మస్టర్ లో తప్పు ఒప్పులు లేకుండా ఎలాంటి అవినీతికి తావ్వికుండా మస్టర్ ను నింపాలని. కోరుతూ పలు జాగ్రత్త లు గూర్చి పిల్డ్ అసిస్టెంట్ కు సూచించారు.. అనంతరం ఉపాధి కూలీలకు ఓ అర్. ఎస్. ప్యాకెట్లను పంపిణీ చేసినట్లుగా టెక్నికల్ అసిస్టెంట్, బషీర్ తెలిపారు...



EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757